www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 13 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 283 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

- బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు 2 లో..



# దేశానికి దిక్సూచిగా తెలంగాణ

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

- తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి- పురోగతి
- రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 12:**
అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తూ, పురోగతిలో దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టే నిర్మాణానికి అందరం సంఘటితంగా, విశ్వాసంతో, నిబద్ధతతో కలిసి ముందుకు సాగుదామని రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది. ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక 2 లో..



# అబద్ధాలతో రాష్ట్రాన్ని పాలించలేము

- సీఎం రేవంత్ రెడ్డి

- కష్టనష్టాలను రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తాం
- రవీంద్ర భారతీ లో జరిగిన ప్రజా ప్రభుత్వం లో కొలువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- 1532 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందించిన సీఎం రేవంత్



"అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపదలచుకోలేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలకు వివరించి, ప్రజల అనుమతి తీసుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తాను" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో అందరం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లు, ఫ్యాకల్టీ ఉద్యోగాలకు ఎంపికైన 1532 మంది అభ్యర్థులకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన "ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ పత్రాలు అందుకున్న అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

(రాపర్తి భాస్కర్ గౌడ్ )
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 12:**
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ కంకణబద్ధులై పనిచేయాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర చాలా క్రియాశీలకమైంది. గత ప్రభుత్వంలో నిరుద్యోగుల సమస్య పరిష్కారానికిచిత్తశుద్ధికనబరచలేదు. నియామకాలకు సంబంధించి న్యాయస్థానాల్లో కేసులు ఏళ్ల తరబడి వాయిదా పడుతుంటే ఒక్కొక్కటిగా చిక్కుముడులను విప్పుకుంటూ నియామకాలను పూర్తి చేశాం.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో 57,946 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా నిలిచిన నిరుద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుంది. ఒక్క ఏడాది కాలంలో ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం దేశంలోనే మరొకటి లేదు. ఇది నాకు ఆత్మ సంతృప్తినిచ్చిన సందర్భం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 55 రోజుల్లో డీఎస్సీ నిర్వహించి 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం.మీకు వచ్చిన ఉద్యోగం కుటుంబ భవిష్యత్తే కాదు, భవిష్యత్తు తరాలను కూడా తీర్చిదిద్దడానికి ఉపయోగపడాలి. దేశ భవిష్యత్తు విద్యా శాఖతో ముడిపడి ఉంది. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉంది. విద్యా శాఖకు కేటాయించే నిధులు ఖర్చు కాదు. భవిష్యత్ తరాలకు పెట్టుబడి. విద్యలో కేరళతో పోటీ పడి రాణించాల్సిన తెలంగాణ ఈరోజు కింది నుంచి రెండో మూడో స్థానంలోకి పడిపోయిందంటే తెలంగాణ జాతికి 2 లో..




# నేటి మహిళలు తమ శక్తి సామర్థ్యాలను చాటుతున్నారు

- ఉస్మానియా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన మహిళా దినోత్సవం లో పాల్గొన్న మంత్రి సీతక్క




( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 12:**
నేటీ మహిళలు తమ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చూపుతున్నారని మంత్రి సీతక్క తెలిపారు, మహిళలు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు, ప్రతి మహిళా మరింతగా సాధికారత సాధించాలని ఆమె ఆకాంక్షించారు , ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ & 2 లో..

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,మార్చి12 ( వెలుతురు):**
అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ 2 లో..

# గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించాలి
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్, మార్చి12 ( వెలుతురు):**
గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 2 లో..

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వుషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు

**అమరావతి,మార్చి12( వెలుతురు):**
తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్దాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా 2 లో..





# పాక్‌లో రైలు హైజాక్ కేసు

- 30మంది మిలిటెంట్లను హతమార్చిన బలగాలు

**లాహోర్,మార్చి12( వెలుతురు):**
పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన 2 లో..

# అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే

- ప్రజల వెంటే మనది నిరంతర పయనం
- ప్రతిపక్షంలో కూర్చోవడం నకు కొత్తేమీ కాదు
- మూడునాలుగేళ్ల తరవాత మళ్లీ మనదే అధికారం
- వైసిపి ఆవిర్భావ వేడుకల్లో జగన్ ఉద్ఘాటన



**అమరావతి,మార్చి12( వెలుతురు):**
అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## నేటి మహిళలు తమ శక్తి సామర్థ్యాలను చాటుతున్నారు

సోషల్ సైన్సెస్ కాలేజ్ ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సాధికారితపై స్ఫూర్తిదాయక చర్చ జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహ్వానించిన యాజమాన్యం వారికి ధన్యవాదాలు. విద్యార్థులకు దశా దిశ పట్ల అవగాహన కల్పించడం జరిగింది, మంత్రి సీతక్క విద్యార్థులతో చర్చ జరగడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యూనివర్సిటీ సిబ్బంది , ప్రొఫెసర్లు మరియు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు,

## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

15నెలల పేలవమైన, అట్టర్‌ఎ÷-లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్‌ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

## పాక్‌లో రైలు హైజాక్ కేసు

క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ (ఏజౌజీస ఇలూస।బబ) వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఎ÷-గానిస్థాన్‌లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. హైజాక్‌లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్‌కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. సైన్యం కిడ్నాప్ చేసిన రాజకీయ ఖైదీలు, ఉద్యమకారులు, అదృశ్యమైన వ్యక్తులను 48 గంటల్లోగా విడిచిపెట్టాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తమ బందీలుగా ఉన్న వారిని చంపేస్తామని బెదిరిస్తోంది. అంతేకాదు.. రైలును కూడా ధ్వంసం చేస్తామని చెబుతోంది.

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

విజ్ఞానంలో ఆధునికత, సామాజిక న్యాయం వంటి అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవబోతోందని గవర్నర్ ఉద్ఘాటించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తుకు తెలంగాణ అభివృద్ధికి రూపుదిద్దుకున్న ప్రణాళికలను గవర్నర్ తన ప్రసంగంలో ఆవిష్కరించారు. యువ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ అవకాశాలు కల్పించడానికి, ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్‌తో నిర్దేశించబడిందని గవర్నర్ వివరించారు. బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబమని పేర్కొన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో వివరించారు, "నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది. ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికిఒకఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగాముందుకు వెళుతున్నాం. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలకు అనుగుణంగా అపరిమితమైన అవకాశాలతో తెలంగాణ తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ అభివృద్ధికి ఒక దిక్సూచిలా, ఒక మోడల్ రాష్ట్రంగా ఉండాలని భావిస్తోంది. జయ జయహే తెలంగాణ - జననీ జయ కేతనం. తెలంగాణ గేయం రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశను, స్ఫూర్తిని నింపుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీకరణపై బిల్లును ప్రవేశపెట్టనుంది. గ్రామీణ పాలనను బలోపేతం చేయడం, భూసంబంధిత సేవలను సరళతరం చేయడం, భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడం వంటి భూ పరిపాలనను క్రమబద్ధీకరించి, పౌరులందరికీ భూ భద్రత కల్పించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన రంగంలో భద్రత, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన ఇంధనంలో అగ్రగామిగా ఉండేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రోడ్ మ్యాప్‌ను ప్రకటించాం. రైతులు రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడానికి, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండేలా ఒక ప్రత్యేక సంస్థగా ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపడటానికి కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా కోసం ట్రిబ్యునల్ ముందు బలంగా వాదనను వినిపించింది. మహిళల సాధికారత, రక్షణ సమాన అవకాశాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం ద్వారా 149.63 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం, తద్వారా మహిళలకు 500.95 కోట్లు ఆదా చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో లక్ష మంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తోంది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. 43లక్షలకుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ రూ. 500 లకు ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది. యువజన సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలు గలప్రతిభావంతులనుఅందించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (చ%ూజ%) అందించే కార్యక్రమం చేపట్టాం. గత సంవత్సర కాలంలో 55 వేల మందికి పైగా యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ చేశాం. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు బిల్లును ఆమోదించాం. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం. మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వంటి ప్రాజెక్టులతోదేశంలోనే నెట్ జీరో సిటీగా ఆవిర్భవించాలన్న ఆకాంక్షతో ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. 7 మండలాలు, 56 గ్రామాలతో 765 చ.కి.మీ విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీ దేశంలో పట్టణాభివృద్ధిలో ఒక నమూగా నిలువబోతోంది" అని గవర్నర్ వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 10 లక్షలకు పెంపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గృహ నిర్మాణం, విద్య, ఉపాధికి తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా పారిశ్రామిక వృద్ధి సాధన, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఐటీ హబ్‌ల విస్తరణ, ఏఐ, డేటా సెంటర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ తన హోదాను సుస్థిరం చేసుకుంటున్న విధానాలు.. వంటి అనేక అంశాలల్లో తెలంగాణ లక్ష్యాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

# అబద్ధాలతో రాష్ట్రాన్ని పాలించలేము

(మొదటి పేజీ తరువాయి..)

అవమానం. వాస్తవాలను అంచనా వేసుకుని, వాస్తవాల మీద చర్చించుకుని భవిష్యత్తుకు ప్రణాళికలను తయారు చేసుకున్నప్పుడే తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంచుకోవడానికి దోహదపడుతుంది. ప్రభుత్వ రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో అత్యుత్తమ ప్రమాణాలు, అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ అంతగా అనుభవం లేని ప్రైవేటు స్కూళ్లల్లో ఎక్కువ మంది పిల్లలు ఎందుకు చదువుతున్నారు. ప్రైవేటు స్కూళ్లతో ఎందుకు పోటీ పడలేకపోతున్నామో ఒక్కసారి ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతోంది. విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇది ఆందోళన కలిగించే పరిణామం. ఇంత ఖర్చు పెడుతున్నా ఫలితాలు సాధించలేకపోతే వృధా. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. చర్చించుకోవలసిన అవసరం ఉంది. లోపాలను సరిదిద్దుకోవలసిన అవసరం ఉంది. అందుకే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నాం. అందుకోసం 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం. ప్రతి ఏటా లక్షలాది మంది ఇంజనీరింగ్ ఉత్తీర్ణులవుతున్నా, స్కిల్స్ లేని కారణంగా వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. వీటన్నంటిని గమనించే తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. క్రీడలు దేశ ప్రతిష్టను పెంచుతాయి. దేశంలో ఇంత జనాభా ఉన్నప్పటికీ క్రీడల్లో రాణించలేకపోతున్నాం. కోట్లాది ప్రజలున్నా ఒలింపిక్స్ లో ఒక్క గోల్మెడల్కూడాసాధించలేకపోతున్నాం. విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగాల్లో చేరిన తర్వాత స్కూళ్లు, కాలేజీల్లో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి క్రీడాకారులను తయారు చేయాలి. ప్రభుత్వ పరంగా కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ,పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

(మొదటి పేజీ తరువాయి..)

ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని రు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తావించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. ప్రజాభ్యుదయమే పరమావధిగా ఎదుగుతున్న వైఎస్సార్‌సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను.. నేను ఉన్నానంటూ' ప్రజలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 15వ ఏట అడుగుపెడుతున్నాం.



కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షల దిశగా అడుగులు వేసిన పార్టీగా వైసిపసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజల ఆశలకు ఒక రూపం ఇచ్చిన ఘనత పార్టీ సభ్యులదన్నారు. ఈ మూడేళ్ళలోనే.. మూడు దశబ్దాల అభ్యుదయం కన్పిస్తోందన్నారు. అధికారం కోసం కొట్లాడే రాజకీయం కాకుండా సేవ చేయడంలో పోటీ చూపిస్తోంది కాబట్టే ఇంత ప్రజాదరణ దక్కుతోంది అన్నారు. జగన్ పాలనలో సంక్షేమానికి గట్టి పునాది వేశాం. అది మన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని సజ్జల అన్నారు. ప్రతి కుటుంబం కుంగిపోతున్న తరుణంలో.. విద్యా, వైద్యం అందిస్తూ సమగ్ర మార్పునకు కృషి చేశారు. చదువు కొనాల్సిన అవసరం లేకుండా.. చదువుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రాజకీయంగా అన్ని వర్గాలకు సాధికారత తీసుకొచ్చాం. మహిళలకు నిజమైన సాధికారత దిశగా అడుగులు వేశామని సజ్జల పేర్కొన్నారు. మనకు ప్రత్యర్థులు ఎవరూ లేరు...ప్రజల్ని మోసం, దగా చేసే వారే ప్రజలకు ప్రత్యర్థులు. అటువంటి వారి కుయుక్తులకు చెక్ పెట్టాలి. మిగిలిన పార్టీలకు మనకు పొంతన లేదు. శాశ్వతంగా ప్రజల మన్ననలు పొందేలా నిలబడే పార్టీ మనది. ప్రజల జీవితంలో మమేకం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు' అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

- చంద్రబాబుకుకొండా సురేఖ లేఖ



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్,మార్చి12 ( వెలుతురు):**
ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## శ్రీచైతన్యలో మూడోరోజూ దాడులు

**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు మూడో రోజూ కొనసాగాయి. విద్యా సంస్థల అధినేత బొప్పన సత్యనారాయణ రావు, ఆయన కుటుంబసభ్యుల నివాసాల్లో ఐటీ అధికారుల సోదాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా ఆయన కుమార్తెలైన బొప్పన సుష్మ, బొప్పన సీమ ఇళ్లలో కూడా ప్రత్యేక దర్యాప్తు జరుగుతోంది. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 32, రోడ్ నెంబర్ 10లో ఉన్న బొప్పన సుష్మ, బొప్పన సీమ నివాసాల్లో ఐటీ అధికారులు మరింత తీవ్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సోదాల సమయంలో ఇద్దరు డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం గమనార్హం. వారిరివురు వచ్చిన తర్వాత ఐటీ శాఖ మరోసారి వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహించే అవకాశముందని సమాచారం. విద్యా సంస్థల ద్వారా ఆదాయపు పన్ను మోసం చేసి, ఆ నిధులను మరొకచోటికి మళ్లించారని అనుమానం నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆస్తులపై మరిన్ని దర్యాప్తులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.విద్యా రంగంలో పేరొందిన సంస్థపై ఈ స్థాయిలో ఐటీ దాడులు జరగడం గమనార్హం. అధిక మొత్తంలో ఆదాయపు పన్ను ఎగవేశారని, ఆ నిధులను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని అనుమానంతో అధికారులు జాగ్రత్తగా అన్ని లావాదేవీలను పరిశీలిస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## 20రోజులపాటు అసెంబ్లీ జరపాలి

- బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి




**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారురర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# ముంబయిలో మే 1న ప్రపంచ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్మెంట్ సదస్సు

***2025 మే 1 నుంచి ముంబయిలో జరగనున్న ప్రపంచ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్మెంట్ సదస్సుకు సంబంధించి ప్రపంచ వినోద పరిశ్రమతో సమావేశం కానున్న కేంద్ర ప్రభుత్వం..***

***ఈ సమావేశంలో విస్తృతంగా పాల్గొనాలని పిలుపు***




**వెలుతురు 12 మార్చి 2025 పిఐబీ ఢిల్లీ:**
మీడియా, వినోద రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే దిశగా 2025 మార్చి 13న దిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో సాయంత్రం 4.30 గంటలకు ప్రపంచ మీడియా, వినోద రంగ ప్రముఖులతో కేంద్ర ప్రభుత్వం సమావేశం నిర్వహించనుంది. ప్రపంచ ఆడియో విజువల్ %డ% ఎంటర్‌టైన్మెంట్ సదస్సు (వేవ్స్) 2025కు సన్నద్ధం దిశగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2025 మే 2న ముంబయిలో వెలువడనున్న కీలకమైన మొదటి వేవ్స్ డిక్లరేషన్‌లో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు పాల్గొనాలని ఈ కార్యక్రమం వేదికగా ప్రభుత్వం కోరనుంది.
శరవేగంగా వృద్ధి చెందుతోన్న మీడియా, ఎంటర్‌టైన్మెంట్ రంగాన్ని సమన్వయం చేసే ప్రపంచ వేదికగా భారీ మార్పులు తీసుకొచ్చే విషయంలో వేవ్స్‌కు ఉన్న సామర్థ్యాన్ని 2025 మార్చి 13న దిల్లీలో 100 మందికి పైగా రాయబారులు, హైకమిషనర్లకు కేంద్ర మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, ఆతిథ్య రాష్ట్రమైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు ప్రధానంగా వివరించనున్నారు. మీడియా, వినోద రంగంలో సమన్వయానికి ఉన్న అవకాశాలపై ఈ కార్యక్రమం దృష్టి సారించనుంది.

**ప్రపంచ మీడియా రంగ సమావేశం(గ్లోబల్ మీడియా డైలాగ్)**
2025 మే 2 న ముంబయిలో జరగనున్న ప్రపంచ ఆడియో విజువల్ & ఎంటర్‌టైన్మెంట్ సదస్సు(వేవ్స్- వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్మెంట్ సమ్మిట్) 2025లో భాగంగా నిర్వహించనున్న ప్రపంచ మీడియా రంగ సమావేశం.. అంతర్జాతీయ సహకారం, సాంకేతిక ఆవిష్కరణలు, నైతిక పద్ధతులపై దృష్టి సారించనుంది. ఆడియో-విజువల్, ఎంటర్‌టైన్మెంట్ రంగాల భవిష్యత్తును రూపొందించే లక్ష్యంతో నిర్మాణాత్మక, డైనమిక్ సంభాషణలో పాల్గొనడానికి ప్రపంచ దేశాల నాయకులు, విధానకర్తలు, పరిశ్రమ భాగస్వాములు, మీడియా నిపుణులు, కళాకారులను ఏకతాటిపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# గవర్నర్ ప్రసంగం అంటే గౌరవం లేదా

- బిఆర్ఎస్ నేతల తీరు దుర్మార్గం
- మండిపడ్డ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
వర్నర్ ప్రసంగాన్ని అవహేళన చేయడం తగదని, కనీసం గవర్నర్ ప్రసంగాన్ని గౌరవించే సంస్కృతి కూడా బీఆర్ఎస్ నేతలకు లేకుండా పోయిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా విమర్శించారు. గబీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ముందుగా అసెంబ్లీకి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదని, వారు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వారి తీరును గమనిస్తున్నారని, విపక్షంగా వారు సరిగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని ఐలయ్య పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన వంటి కీలక నిర్ణయాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే, ఈ కులగణనలో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు పాల్గొనకపోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద భారీగా కమిషన్లు దండుకున్నారని బీర్ల ఐలయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తుందని, గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ మిగిల్చిన అప్పులను తగ్గించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, కొత్త పథకాలను రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్లు బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. పింక్ పార్టీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని ఆపాలని, రేవంత్ రెడ్డి తీసుకుంటున్న అభివృద్ధి చర్యలను అడ్డుకోవడం బీఆర్ఎస్ ఆలోచనగా మారిందని అన్నారు. తెలంగాణ సచివాలయంలో రాష్ట్రం తల్లికి స్మారకంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని, కానీ కేసీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రతి అంశంలో కమిషన్ల కోసం పనిచేసిన బీఆర్ఎస్ ఇప్పుడు అనవసరమైన ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు, అవినీతి, పాలనలో చేసిన పొరపాట్లను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అసలు రూపాన్ని అర్థం చేసుకుని, రాబోయే రోజుల్లో సరికొత్త పాలన కోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

# గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
కేటీఆర్ కామెంట్స్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా కూడా కేటీఆర్ కు అహంకారం పోలేదు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గవర్నర్లను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు కేటీఆర్. కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు. రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. కేటీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది. కేసిఆర్ కుటుంబం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం, మేడిగడ్డ నాణ్యత ఏంటో బయపడినా మళ్లీ వాటి గురించి మాట్లాడడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం. కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడింది. కులగణనలలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎందుకు బహిర్గతం చేయలేదు..? కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రతిపక్ష నేతగా కేసిఆర్ అసెంబ్లీ హాజరై ... ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తే బెటర్. రైతు ఆత్మహత్యల గురించి కేటీఆర్ మాట్లాడటానికి సిగ్గుండాలి, బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే రైతు ఆత్మహత్యలలో తెలంగాణ రెండో స్థానంలో ఉండేది. బిఆర్ఎస్ పాలనలో రైతన్నలు వరికుప్పల మీద పడి చనిపోయిన ఘటనలు ఇంకా కళ్ళముందే కదలడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దండుకుంది. కుల గణన సర్వేలో పాల్గొనకుండా సర్వేను తప్పు పట్టే అర్హత కేటీఆర్ కు లేదు. చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. పదేళ్ల పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేసిన సన్నాసులు ఎవరో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకో కేటీఆర్. మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి పరాకాష్ట. వరంగల్ డిక్లరేషన్ హామీకి కట్టుబడి రైతు రుణ మాఫీ చేసాము, రైతు భరోసా ఇస్తున్నాం, కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. ఏడాదిలో చరిత్రలో నిలిచిపోయే కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేశాం. ఏడాదిలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. పదేళ్లలో కార్పొరేషన్ల ను పట్టించుకున్న పాపనపోలేదని అన్నారు.

# సంపాదకీయం..

## మోడీకి ప్రత్యమ్నాయం ఏదీ!!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తిరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

- ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న రైతు

**నిజామాబాద్,మార్చి12( వెలుతురు):**



జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బల్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుం టున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్దతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు. జిల్లాలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టుతో పాటు గుత్ప, అలీసాగర్, లక్ష్మి కాల్వల కింద వరి ఎక్కువగా సాగు చేశారు. వీటితో పాటు రామడుగు రిజర్వాయర్ కింద వరి వేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల ఆయకట్టులేని ప్రాంతాల్లో బోర్ల కింద వరిసాగు కొనసాగించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా ధాన్యాన్ని అమ్ముకునేవిధంగా ఎక్కువ మొత్తంలో సన్న రకాలను వేశారు.

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు

- స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం

**గాంధీనగర్,మార్చి12( వెలుతురు):**

సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది. మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది.ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷-ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చు ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు. అప్పుడు గాంధీ సహచరుడు, స్నేహితుడు కాకా కలేల్కర్ మహాత్మునికి ఊతమిచ్చేందుకు ఒక కర్ర అవసరమని భావించారు. గాంధీ సాగించే అంత సుదీర్ఘ నడకలో ఆ కర్ర ఉపయోగకరంగా ఉండవచ్చనుకున్నారు.ఈ ఊతకర్రను తీసుకుని గాంధీ 24 రోజుల పాటు ప్రతిరోజూ పది మైళ్లు నడిచేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఊతకర్రకు అంత ప్రాధాన్యత ఏర్పడింది. కాగా గాంధీ తన జీవితంలో అనేక ఊతకర్రలను ఉపయోగించారు. అయితే ఆయన దండి మార్చ్ ఉపయోగించిన ఊతకర్ర ఆ ఉద్యమానికి ప్రతీకగా మారింది.



ఇది గాంధీ ఊతకర్రగా ప్రసిద్ధి చెందింది.ఈ కర్ర బలంగా ఉంటుంది. 54 అంగుళాల ఎత్తు కలిగిన వెదురు కర్ర ఇది. ఈ ప్రత్యేకమైన వెదురు కర్ణాటక తీర ప్రాంతంలోని మల్నాడులో మాత్రమే పెరుగుతుంది. 1948 జనవరి 30వ తేదీ వరకు అంటే గాంధీ హత్యకు గురయ్యే వరకు ఈ ఊతకర్ర గాంధీ దగ్గరే ఉంది. ప్రస్తుతం ఈ ఊతకర్ర న్యూఢిల్లీలోని రాజాఘాట్లో ఉన్న నేషనల్ గాంధీ మ్యూజియంలో ఉంది.

# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

- స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమ య్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసపుస ఓతినితిబబిస ఐ÷ఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.



( ఆధ్యాత్మిక చింతన )

# కాలం భగవత్ స్వరూపం



**తిరుమల,మార్చి12( వెలుతురు):**

కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ రామాయణంలో కాలం గురించి చెబుతూ...'కాలోహి దురతి క్రమః' అంటారు వాల్మీకి మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం... లోకంలోఎవరికీ సాధ్య పడదని. సాధారణ సిద్దాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే. కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాడు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

- ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్యారి మహేష్
- పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి.
- విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి.




**ఎల్బీనగర్ వెలుతురు మార్చి 12:**
బుధవారం రోజున ఎల్బీనగర్ విభాగ్ లోని పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్ అక్యారి మహేష్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో మాట్లాడుతు విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని “విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బిసి,ఎస్సీ, ఎస్ టి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు). గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, ITI కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు వీసీ లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు. రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ITI, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు, గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని, విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని, విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిలు గంగాధర్, విశ్వతేజ, విద్యార్థి నాయకులు చంటి, మున్న, శివ, ప్రసాద్, నరేష్, అర్జున్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## 61వ రోజు కొండకల్ తాండ రిలే దీక్షలకు మద్దతు తెలియజేసిన సిపిఎం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్



**శంకర్ పల్లి వెలుతురు మార్చి12**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొండకల్ తండా గిరిజనుల 61వ రోజు రిలే దీక్షలకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉందా లేక నియంతృత వ్యవస్థ ఉన్నదా అని ప్రశ్నించారు పేదలు గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుని బతుకుతున్నటువంటి గిరిజనుల భూములు అపర్ణ ,గ్రీన్ మార్క్ రియల్ ఎస్టేట్ కంపెనీలు, విక్రం రెడ్డి లాంటి భూస్వాములు కబ్జా చేస్తా ఉంటే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం బాధాకరమని అన్నారు అపర్ణ రియల్ ఎస్టేట్ కంపెనీ 217 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే ఏమీ చేయలేని రెవెన్యూ అధికారులు, అదే పేదవాడు 60 గజాల కోసం గుడిసె వేస్తే రాత్రికి రాత్రి వందల మంది పోలీసులతో వచ్చి వారి గుడిసెలను తొలగించడానికి పాల్పడుతున్నారు పేదవాడికి ఒక న్యాయం బలిసిన వాడికి ఒక న్యాయం ఉంటుందా ఇప్పుడున్న ప్రభుత్వాలు ఇవి పేదల ప్రభుత్వాలు కావని బడా భూస్వామ్య పెట్టుబడిదారుల ప్రభుత్వాలు అని అన్నారు కొండకల్ తాండ గిరిజనులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, కొండకల్ తాండ గిరిజనులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు కేటాయించాలి

- బీసీలకు రాజీవ్ యువ వికాసం పథకం కింద మూడు లక్షలు కాదు పది లక్షలు ఇవ్వాలి - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 12:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని,బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్పష్టంగా ప్రకటించి,ఇప్పుడు వెనకడుగు వేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన దరిమిలా బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్,దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 12:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 14 నెలలు పూర్తయిన కూడా ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడు. పెండింగ్ లో ఉన్న ఫీజ్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలి. విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్న ,గత ప్రభుత్వ హయాంలో అద్భుతంగా పనిచేసిన గురుకులలు,నేడు పూర్తిగా నిర్వీర్యం చేశారు. గురుకులలో మరణిస్తున్న విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడి తక్షణమే స్పందించి మరణించిన విద్యార్థులకు 50లక్షల ఎక్సగ్రెసియా ప్రకటించాలి. అలాగే యూనివర్సిటీలలో ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలి. సరూర్ నగర్ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన విద్యా భరోసాను, నిరుద్యోగ భృతిని మరియు అసెంబ్లీలో సమావేశంలో విద్యారంగానికి సంబంధించి 15 % బడ్జెట్ ని తక్షణమే కేటాయించాలి.

## టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీప్రభుత్వ నిర్ణయం పట్ల కల్లుగీత కార్మిక సంఘం హర్షం.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 12:**
నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరాకేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారితో పలు మార్లు చర్చలు జరిపి నీరాకేఫ్ భవనం దాని పరిధిలో ఉన్న ఆస్తులను తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేస్తూ ఈరోజు ఇరు శాఖల మంత్రులు ఒప్పందాల పై సంతకాలు చేయడం జరిగింది. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీత ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది. నీరా కేఫ్ ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఇతర సంఘాలను కలుపుకొని 2023 సెప్టెంబర్ నుండి ఆందోళన చేపట్టింది. సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఫలితంగా బుధవారం రోజున నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి మరియు జూపల్లి కృష్ణారావు గారికి, సంబంధిత అధికారులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము




## ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ - జనుగుర్తి కేంద్రం ప్రకృతి మరియు సేంద్రియ రైతుల సమ్మేళనము - 2025

**శంకర్ పల్లి వెలుతురు మార్చి 12**
ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ - జనుగుర్తి కేంద్రం ప్రకృతి మరియు సేంద్రియ రైతుల సమ్మేళనము 2025 తేదీ 05-04-2025 ఉదయం 10 గంటలకు బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్, పటాన్ చెరువు రోడ్, శంకర్ పల్లి నందు జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవనీయులు శ్రీ విష్ణు దేవ్ వర్మ (4.4.2025) మరియు శ్రీ జితేంద్ర సింగ్ ( 5.4.2025)(సైన్స్ , టెక్నాలజీ కేంద్ర మంత్రివర్యులు) విచ్చేయుటకు అంగీకరించినారు.



**రైతు సోదర సోదరీమణులకు విజ్ఞప్తి**



భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కోశాధికారి శ్రీ మాణిక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయదారుడికి గౌరవం, ప్రజలందరికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో దేశమంతటా, మన రాష్ట్రమంతటా మరియు మన జిల్లాలో కూడా ప్రయత్నం జరుగుతున్నది. అనేక సంవత్సరాలుగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు (పెస్టిసైడ్లు) విచక్షణా రహితంగా వాడటం వలన భూమి కలుషితమై పోయింది. కొన్ని చోట్ల భూమి బంజరుగా మారుతున్నది. పంట దిగుబడి కొరకు ఇంకా ఎక్కువ ఎరువులు (యూరియా.డి.ఏ.పి.ల వంటివి) వాడవలసి వస్తోంది. అయినప్పటికీ పంట దిగుబడి పెరగటం లేదనేది అందరి రైతులకు వస్తున్న అనుభవం.

**-భూమి సుపోషణ**

**-భూమిని సారవంతము చేయటం నేటి ఆవశ్యకత**

మన భారతీయ ఆవు పేడలో, ఆవు మూత్రంలో భూమిని సారవంతము చేసే కోట్లాది జీవాణువులు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం, కానీ మనం మర్చిపోయాం. 50, 60 యేండ్లగా అలవాటు తప్పింది. గ్రామాలలో దేశీయ ఆవులు తగ్గిపోయాయి. కొన్ని గ్రామాలలో అయితే 1.2 ఆవులు కూడాలేకుండా పోయాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతు ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు మంచి పంట పండుతోంది. కొద్ది ప్రయత్నం వల్ల సరియైన ధర కూడా లభిస్తోంది. మెదక్ జిల్లాలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల ప్రయత్నం వలన 650 మంది రైతులు రసాయన ఎరువులు వదిలి. భారతీయ గో ఆధారిత వ్యవసాయం ప్రారంభించారు. ఒక వెయ్యి మంది రైతుల సమ్మేళనం జరిగిన విషయం. ఉపరాష్ట్రపతి గారు గౌరవనీయులు శ్రీ జగదీవిధనకర్ గారు పాల్గొని, రైతులందరినీ అభినందించిన విషయం మనందరికీ తెలిసినదే. మన తర్వాతి తరాలకు అందించవలసిన అసలైన ఆస్తి ఆరోగ్యం. కాబట్టి అటువంటి ఆరోగ్యాన్నిచ్చే సేంద్రీయ వ్యవసాయం చేసే విధంగా అందరమూ ప్రయత్నము దేద్దాము. అందుకు మీరు కూడా మన పాలంలో ఆరెకరమో, ఒక ఎకరమో వ్యవసాయం ప్రకృతి లేదా సేంద్రియ ఇ్యవసాయం ప్రారంభించమని కోరుతున్నాము. ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేయుటకు కావలసిన శిక్షణను, సలహాలను జనుగుర్తి శంకరపల్లి, కులకచర్ల, పరిగి, వికారాబాద్ కేంద్రములుగా రైతులు, శాస్త్రవేత్తలు యిప్పునున్నారు. మన మందరమూ సమిష్టిగా ప్రయత్నం చేసి 2025 ఏప్రిల్ 5వ తేది నాడు శంకర్పల్లిలో జరుగునున్న ప్రకృతి, సేంద్రియ రైతుల సమ్మేళనం'లో పాల్గొనవలసినదిగా ప్రార్థిస్తున్నాము. సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా రైతు పండించిన పంటకు రేటు లేని కారణంగా రోడ్డు మీదే వదిలిపెట్టాల్సిన అవసరం ఉండదు. సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలకు మార్కెట్ సహకారం ఇజివిఎఫ్ రైతులకు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, భారత కిసాన్ సంఘ్ రాష్ట్ర కోశాధికారి, పరమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ కమిటీ సభ్యులు, అమరేందర్ రెడ్డి గారు డిఐజి రిటైర్డ్ ఇండియన్ కోస్ట్ గాడ్, మాణిక్య రెడ్డి, వ్యాపారస్తులు, నాగిరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, భస్వరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, నితిన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణరాజు పుత్ జన్మదిన వేడుకలు...

### వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్న సత్యం శ్రీరంగం..

**కూకట్ పల్లి మార్చి 12 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ లోని విజయ దుర్గ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలను బుధవారం వారి మిత్రబృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు హాజరై కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జయంతి హాస్పిటల్ చైర్మన్ డా. శరత్ చంద్ర సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సత్యం శ్రీరంగం ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, ఉన్నత పదువులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ




బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నరసింహ యాదవ్, మేకల మైకేల్, సంజీవరావు, అరుణ్ గౌడ్, గూడెపు నాగరాజు, కలికోట బాలరాజ్, శేఖర్ గజానంద్, శ్రవణ్, అంజి రెడ్డి, పవన్, జిబిన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, రామేశ్వరి, స్వరూప గౌడ్, బండి సుధ, డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పోయింది..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి మార్చి 12 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో విశ్వాసంపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో హైదర్ నగర్ డివిజన్ నుండి బాల్ రెడ్డి హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్ నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని... కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ఈ సంవత్సర కాలంలో జరుగుతున్న విధ్వంసాన్ని ప్రజలు గమనించారని మళ్లీ అభివృద్ధికే పట్టం కట్టాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గాన్ని శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో రాజేష్, నాగరాజు, నగేష్, రవీందర్ శ్రీనివాస్ రెడ్డి , దొరబాబు, రవళి , దుర్గ భవాని, తదితరులు ఉన్నారు.

# సత్యనారాయణ కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- **అడవిని సృష్టించిన సత్యనారాయణకు అభినందనలు**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చ్ 12**

నల్లగొండ జిల్లాకు పట్టిన ఫ్లోరైడ్ సమస్యపై పోరాటాలు జరిపి ప్రకృతిని కాపాడటానికి సొంత భూమిలో అడవిలో సృష్టించిన మహా మనిషి దుశ్చర్ల సత్యనారాయణ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. అడవిని సృష్టించిన మనిషి, నీటి కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లా వాసులకు తాగు, సాగు నీటిని అందించిన జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ జన్మదినోత్సవం సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు బుధవారం ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లా రాఘవపురం గ్రామంలోని దుశర్ల సత్యనారాయణ అటవీ వనంలో ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అంద చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చేసిన నీటి పోరాటాలను,




జలసాదన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో సాగిన ఉద్యమం తో కరువు జిల్లా అయిన నల్గొండ జిల్లాలో కొంత మేర నేటి సమస్య తీరిందని, ఫ్లోరైడ్ ప్రభావం తగ్గిందని తెలిపారు. 72 సంవత్సరాల వయసు లోనూ చురుకుగా సామాజిక అంశాలపై, పెద ప్రజల సమస్యలపై ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన తనకు వున్న వ్యవసాయ భూమిలో అడవిని పెంచి పర్యావరణాన్ని కాపాడుతున్నారని చెప్పారు. దుశ్యర్ల సత్యనారాయణను ఆదర్శంగా తీసుకుని నేటి యువత విరివిగా మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం దష్యర్ల సత్యనారాయణ జీవితాన్ని, ఉద్యమ నేపథ్యాన్ని, ఆయన సృష్టించిన అడవిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, వంద సంవత్సరాలకు పైగా ఉత్సాహంగా, ఉల్లాసంగా జీవించేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ అర్వపల్లి ఉపేందర్, సీనియర్ సిటిజన్ పిచ్చమ్మ, నోముల శంకర్, క్రాంతి, సింగరి శివకుమార్, అన్వేష్, రాజ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్ లు

- **పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేసిన మాజీ సర్పంచులు**

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 12:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల దృష్టి లో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ , మండల ఫోరం నాయకుడు సర్పంచ్లను పానుగోతు పాండురంగ నాయక్ ,కట్టెల భిక్షం , దోనూరు శేఖర్ రెడ్డి మన్నె చిత్రసేనారెడ్డి ముందస్తు ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూరం మండల పోలీసులు ఇంటికి చేరుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినారు. ఎందుకు అని అడగగా ఈరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం



కాబోతున్నాయి కాబట్టి మీరు మాజీ సర్పంచులు ముందస్తుగా అరెస్టు చేయమని పైనుండి ఆర్డర్స్ ఇచ్చినారు. కాబట్టి మేము అరెస్ట్ చేసినాము అని పోలీసులు తెలిపినారు. సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులు రాకుండా అనేకమంది సర్పంచులు గోసగిస్తున్నారు కొంతమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు మంది సర్పంచులు అప్పుల బాధతో మరణిస్తున్నారు. ఈ అంశన్నీ అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చూపకుండా అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో సర్పంచులను వేధిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలనలో సర్పంచులను ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యకు పూనుకుంటున్నారు. ఇది సరైనది కాదు నమ్మించి మోసం చేశాడమే మా నైజాం అనుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అతి త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు . తక్షణమే సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు .

# ప్రమాదానికి గురైన మహిళను హాస్పిటల్ కు తరలించిన డిసిపి

- **మంచిర్యాల డి సి పి ఏ భాస్కర్ ఐపిఎస్.**





**వెలుతురు మంచిర్యాలమార్చి 12**

మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న సమయంలో వేంపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ప్రమాదం చేసి వెళ్లగా సదరు మహిళా రోడ్డు పై పడి ఉండడం గమనించి వాహనం ఆపి వెంటనే డీసీపీ మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు స్వయంగా దగ్గర ఉండి తన సొంత వాహనంలో మంచిర్యాల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి లో పంపించండం జరిగింది. డీసీపీ స్పందించిన తీరును వాహనదారులు, ప్రజలు హార్షం వ్యక్తం చేశారు అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కారరణం

***మండిపడ్డ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి దయాకర్***



**హైదరాబాద్ మార్చి 12 వెలుతురు :**

తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కారణమని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీ నుంచి ఉద్యోగాల వరకు అన్నిటినీ గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం చట్టం తీసుకరావాలనే ఆలోచన పదేళ్లలో కెసిఆర్ కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షమే కాదు ప్రతిపక్ష నాయకుడిగా కూడా కెసిఆర్ విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఎస్ సి వర్గీకరణ గురించి పట్టించుకోలేదని, మంద కృష్ణ మాదిగను రెండు సార్లు జైల్లో పెట్టారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను పూర్తి చేస్తున్నామని అద్దంకి తెలియజేశారు.గత పది సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం ఇండ్లు, ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని, ఇప్పుడు ఎలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అడిగారు. కెసిఆర్ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ఇప్పుడు ఫస్ట్ తారీఖును జీతాలు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ బతికి ఉండడం అనేది విడ్డూరమని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ అనే పదం తొలగించిన తరువాత తెలంగాణ గురించి ఎలా మాట్లాడుతారని అద్దంకి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఇచ్చిందని , అభివృద్ధి కూడా చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజస్వామ్య ప్రభుత్వం ఉందని, ప్రశ్నించే గొంతులు ప్రశ్నిస్తున్నాయని, విమర్శించే వాళ్లు విమర్శలు చేయడంతో ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించాలి

- సుర్వి యాదయ్య గౌడ్

**వెలుతురు, హైదరాబాద్, మార్చి 12:**

హైదరాబాదులో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడుగుతే అరెస్టులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించుకోవాలంటే అర్ధరాత్రి సర్పంచుల ఇంటి ముందు పోలీస్ ప్రత్యక్షమై అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారు ఇది ప్రజా ప్రభుత్వం ఇది ప్రజా పాలన అంటున్న ఈ ప్రభుత్వం నిర్బంధాలతో అంచువేతలతో అక్రమాలతో ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుంది ప్రశ్నించే గొంతులను నొక్కిస్తున్న ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న మా సర్పంచుల పెండింగ్ బిల్లు చెల్లించకపోవడం దుర్మార్గం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికైన ప్రజాప్రతింతులను గౌరవించకపోవడం అవమానపరిచే




విధంగా అరెస్టులు చేసి బంధించడం సరైనది కాదు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య గుంటి మధుసూదన్ రెడ్డి కేశ బోయిన మల్లయ్య నెమలి సుభాష్ గౌడ్ మెడబోయిన గణేష్ పద్మా రెడ్డి బీరప్ప రవి తదితరులు పాల్గొన్నారు,

# సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

- **సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం.**
- **ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు.**
- **మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.**
- **కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.**

**సూర్యాపేట వెలుతురు మార్చి 12:**

హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి శ్రీ.కె. నరసింహ్ ఐపిఎస్ ప్రజలందరికీ పండుగ శు భాకాంక్షలు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్పి తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్ళి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు




అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి గారు విజ్ఞప్తి చేసినారు. సీసీ కెమెరాల నిఘా ఉన్నది, వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అని ఎస్పి తెలిపినారు.

# బి ఎన్ రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**వెలుతురు,వనస్థలి పురం, మార్చి 12:**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం భవనం మరియు శ్రీదేవి పోచమ్మ శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలో గా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ,వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,సబ్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ పాల్గొన్నారు,అనంతరం కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో బుధ వారం పర్యటించారు,ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసిన కార్పొంటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు,మరియు కాలనీలో రోడ్లు,వీధి దీపాలు మరియు భూగర్భ డ్రైనేజీ మరియు కరెంటు స్తంభాల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి,దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ధనరాజ్, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నవీన్, రాములు, రవి, పెంటారెడ్డి, జలంధర్ రెడ్డి, కాశీ రెడ్డిమరియుతదితరులుపాల్గొన్నారు.



# పల్లె రవిని పరామర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే , ఎంఎల్సీలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 12:**

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ కాలి ఫ్రాక్చర్ గాయం నుంచి కోలుకుంటున్న నేపథ్యంలో బుధ వారం నాడు సరూర్ నగర్ లోని రవి కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత , ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,మునుగోడు మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దూమాఫానం ఆరోగ్యానికి హానికరం

- **ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్**




**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చి 12:**

ధూమాపానం ఆరోగ్యానికి హానికరమని సూర్యాపేట జిల్లా గోరెంట్ల ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద బుధవారం జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ధూమాపానం దుర అలవాటు వలన బిపి, హృద్రోగ స్ట్రోక్, ఊపిరితిత్తుల సంబంధమైన వ్యాధులకు గురవుతూ అధికమరణాలు సంభవిస్తున్నాయని ప్రజలు ధూమపానాన్ని విడనాడాలని కోరుతూ విస్తృత అవగాహన కల్పించారు.ఇటీవలి కాలంలో అత్యధికమంది సిగరెట్లు, పొగాకు త్రాగడం వలన 70 ప్రమాదకరమైన రసాయన పదార్థాలు, నికోటిన్ విడుదలవుతూ క్యాన్సర్, ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధూమపానానికి అలవాటు పడటం వలన ప్రాణవాయు స్థాయి తగ్గి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కావున ధూమాపానానికి స్వస్తి పలకడం ద్వారా బీపీ స్ట్రోక్, ఊపిరితిత్తులు మెరుగుపడతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళలను సత్కరించిన బాలానగర్ మహిళ ముదిరాజ్ సంఘం..



**కూకట్ పల్లి మార్చి 12 వెలుతురు:**

బాలానగర్ డివిజన్ చేరబండ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో బాలానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కాలకుంట్ల స్వాతీ, తులసి సోనీ , సుజాత, సుమలత, పి .స్వాతి, భాగ్య, పవిత్ర, మమత నేతృత్వంలో అంగరంగవైభవంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల ఉత్తమ ఆదర్శ మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సునీత, రాములమ్మ, చిట్టెమ్మ, పి. లక్ష్మీ, మంగమ్మ, పి. చిట్టెమ్మ, అనిత, శీరిష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ దొడ్ల....

**కూకట్ పల్లి మార్చి 12 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాజేష్ చంద్ర, శ్రీనివాస్, సంతోష్ బిరాదర్, ఉమేష్, రామరాజు, రాము, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సత్ప్రవర్తనతో మెలగండి

- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్.



**వెలుతురు మంచిర్యాల మార్చి 12**
రౌడీ షీటర్లు సత్ప్రవర్తన మెలిగి ఉండాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రూరల్ పరిధిలోని రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీలు సత్ప్రవర్తతో ఉండాలని, ఎవరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని అన్నారు. ఎటువంటి భూ సెటిల్మెంట్లు చేయకూడదని, ఎటువంటి పంచాయతీలు చేయకూడదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాల్లో పాల్గొనవద్దని, ఒకవేళ నేరాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అంతేగాని ఎలాంటి నేరాల్లో పాలుపంచుకోవద్దని సూచించారు. సత్ప్రవర్తన కలిగిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరైతే సత్ప్రవర్తన కలిగి ఉంటారో, వారి రౌడీ షీట్లు తొలగించబడతాయన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్, బెల్లంపల్లి రూరల్ ఎస్సై, రమేష్, నెన్నెల ఎస్సై కే ప్రసాద్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కే మహేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న మండల బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**జహీరాబాద్ వెలుతురు మార్చ్ 12:**
తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి డి) లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఈ రోజు రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు. తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు .

# స్థానిక రైతుల నుంచి పాలను కొనుగోలు చేయాలి

- జిల్లా ఉన్నత అధికారులకు వినతి పత్రం అందజేసిన స్థానిక పాడి రైతులు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 12:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింద్ పూర్ లోగల హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్ పరిశ్రమ వారు స్థానిక రైతుల నుంచి పాలను కొనుగోలు చేయకుండా మహారాష్ట్ర, కర్నాటక నుంచి పాలను దిగుమతి చేస్తోంది. దీంతో జహీరాబాద్ పాడి రైతులు గిట్టుబాటు ధర లేక నష్టాల్లో కూరుకుపోతున్నారని, అప్పులు చేసి పాడిపశువులు పెంచుకున్నామని, ఇప్పుడు పాలను అమ్మే మార్గం లేదని , రైతులు జిల్లా ఉన్నత అధికారులకు వినతి పత్రం అందజేశారు. హట్సన్ కంపెనీ స్థానిక రైతుల పాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ రైతులు విష్ణు, మైపాల్ రెడ్డి, శివరాజ్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్12 :**




పట్టణ బస్టాండ్ ఆవరణలో వేసవికాలం దృష్ట్యా తాటి రామచంద్రం సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రం ఏర్పాటుచేసి కాంగ్రెస్ నాయకులతో బుధవారం రోజు ప్రారంభించారు దీనికి హాజరైె నాయకులు కాంగ్రెస్ పార్టీలో స్వర్గీయ తాటి రామచంద్రం మాజీ మార్కెట్ చైర్మన్ గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసి అనేక సేవలు అందించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సంజయ్ బాబు, తిరుపతి రవీందర్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహా గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, బోడిగ బాలకృష్ణ గౌడ్, ఎస్ కే జానీ బాబు, సామకూర రాజయ్య, యాదయ్య, పందుల రాజేష్, బత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి

## - అబ్రహం మాదిగ




**జహీరాబాద్ వెలుతురు మార్చ్ 12:**
ఎమ్మార్పిఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణ కేంద్రంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక దీక్షను ఎం ఈ ఏఫ్ జిల్లా అధ్యక్షులు ఆయుధాల రాంచందర్ పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1 న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే,గ్రూప్ -1,2,3,%ఎఔ%, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి మా అధినేత పద్మ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ రోజు నుండి జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోనే రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా దీక్షలు చేస్తున్న మాదిగ విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని కండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో.. జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఉపాధ్యక్షులు, టీంకు మాదిగ జహీరాబాద్ ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు, సుకుమార్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి, నర్సింహా మాదిగ, దిలీప్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, నిర్మల్ మాదిగ, రాజు మాదిగ, పవన్ మాదిగ, మనోజ్ మాదిగ, లాజర్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ, పుత్రాజ్ మాదిగ లు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మార్చి 24ఛలో ఢిల్లీ ని జయప్రదం చేయండి



**వెలుతురు సూర్యాపేట మార్చి 12 :**
ట్రాన్స్ పోర్ట్ రంగం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ & ప్రై వేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం. రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం లో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ లో రవాణా రంగం కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.కాని కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు రక్షణ లేదని అన్నారు. ప్రపంచ మార్కెట్ లో ఆయిల్ ధరలు తగ్గుతుంటే దేశంలో మాత్రం పాలకులు తగ్గించే ప్రయత్నం చేయటం లేదని అన్నారు. టోల్ చార్జీలు, ఇన్సూరెన్స్ పెరిగిన కారణముగా రవాణా కార్మికులపై ఆర్థిక భారలు పెరిగాయాని అన్నారు. చాలా కాలంగా సామాజిక సంక్షేమ బోర్డు కోసం కార్మికులు డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించటం లేదని అన్నారు.కార్మిక చట్టాలను కోడ్ ల మార్పు చేయటం వలన కార్మిక ప్రయోజనాలు దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలనీ పలు మార్లు రాయబారాలు చేసినా స్పందించని ఈ నేపథ్యంలో ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో రవాణా కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఉపాధ్యక్షులు వజ్జే సైదయ్య, సహాయ కార్యదర్శులు బచ్చలకూరి స్వరాజ్యం, పంతం వెంకన్న, జిల్లా నాయకులు ఇరుగు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# టీబి రోగులు పోషకాహారం, ఔషదాలు తప్పనిసరిగా తీసుకోవాలి

- టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చి 12**
పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు . ఈ సందర్బంగా కలెక్టర్



మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని, టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ్ శివిర్ ద్వారా టి బి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు. టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు. జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు ఆహారం మంచిగా తీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులుఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం

- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి.



**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చి 12**
సూర్యాపేట,తుంగతుర్తి, కోదాడ ప్రాంతాలలో 60 సంవత్సరాల క్రితం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించుటకు సూర్యపేట మాజీ శాసనసభ్యులు ఎడ్ల గోపయ్య ఎంతో సేవ తత్పరతతో హాస్టల్స్ స్థాపించి ఉచితంగా భోజనం, వసతి, విద్య కల్పించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప విద్యాదాత ఎడ్లగోపయ్య అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. ఎడ్ల గోపయ్య సేవలు మరువలేమని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు తాను ముందుంటానని వేనా రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాపోల్ల గుడి దగ్గర గల ఎడ్ల గోపయ్య విగ్రహం దగ్గర జరిగిన ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమం మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొప్పుల వేనా రెడ్డి ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, మాల మహానాడు సూర్యాపేట గౌరవ అధ్యక్షులు బోల్లెద్దు దశరథ , బోల్లెద్దు బుచ్చి రాములు, బోల్లెద్దు గోపయ్య న్యాయవాదులు ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, పిండిగ అశోక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్ , ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి , డిఆర్, పిడమర్తి శంకర్, వల్దాసు దేవేందర్ , నామ వేణు, తదితరులు పాల్గొని ఎడ్ల గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు.

# ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి ...

- పన్ను చెల్లించని గృహయజమానులకు నోటీసులు జారీ చేసి జప్తు చేయండి ...
- జిల్లా అదనపు కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు




**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చి 12**
పురపాలక సంఘము సూర్యాపేటకు చెల్లించవలసిన ఇంటిపన్నులు,నల్లా బిల్లులు చెల్లించని గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారికీ రెడ్ నోటీసులు జారీ చేసి మున్సిపల్ జప్తు చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేసి ఇంటి నల్లా కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ మరియు సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి పి.రాంబాబు అన్నారు, బుధ వారం నాడు మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో బకాయి పన్ను ల వసూలు పై సమీక్ష సమావేశంనిర్వహించారు. 100%పన్నులు వసూలు చేయనిచో సంబంధిత రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ ల జీతాలు నిలుపుదలచేయుట జరుగునన్నారు..టార్గెట్ ప్రకారం రోజుకు 26 లక్షలు వసూలు చేయాలని ఆదేశించారు,సెలవు దినాలలో కూడా పన్నులు వసూలు చేయాలి అని ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వబడదు అన్నారు,వివిధ శాఖలలో పనిచేయు ప్రభుత్వ ఉద్యోగులు,విద్యా సంస్థల వారు,ఇతర బకాయి దారులు వెంటనే మున్సిపాల్టీకి పన్నులు చెల్లించాలి అని చెలించనిచో తగు చర్యలు తీసుకో బడునన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి,ఆర్.ఐ లు పాల్గొన్నారు.

# అమ్మానాన్న అనాధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 12 :**
బౌంటీయఎస్ ఎకో లైట్ కంపెనీ ఆధ్వర్యంలో సర్వేజనా ఫౌండేషన్ వారు చౌటుప్పల్ పట్టణంలో గల అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో 600 మంది అభాగ్యులకు, నడవలేని స్థితిలో ఉన్న వ్యక్తులకు సరియైన టెస్టులు చేసి తగిన మందు బిళ్ళలను అందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ వెంకట నాగార్జున్, రామకృష్ణ. బి, నరేష్. సిహెచ్, ఫౌండేషన్ వారు, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణం పూర్తి చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 12:**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొర్రతండలో 20 లక్షల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం -ఎన్.ఆర్.ఈ. జి.ఎస్ నిధుల నుండీ సీసీ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి కొర్ర తండా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీను నాయక్ , కొర్ర తండా మాజీ ఉప సర్పంచ్ నాను నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జగ్రాం నాయక్,శంకర్ నాయక్,కొర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్**

**వెలుతురు మంచిర్యాల మార్చి 12**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్, ఆదిలాబాద్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు జి.ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ , ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్-హైదరాబాద్ ద్వారా ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పూర్తి అయిన తరువాత ప్రైవేట్ బ్యాంక్లో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ పూర్తయి 26 సం.ల కంటే తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఆన్లైన్లో www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్/దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు ఏప్రిల్ 12వ తేదీన ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్టో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టివేత.



**వెలుతురు మంచిర్యాల మార్చి 12**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, విద్యానగర్ కాలనీలలో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం స్థావరాల పై బుదవారం కరీంనగర్ యూనిట్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్ ఆలం పోచయ్య సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఆయా కాలనీలలో పురాణం రవి, టేకి కనకయ్య, మోటం రాజులు నిలువ చేసి సుమారు 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు డీటీ పోచయ్య తెలిపారు. స్వాదీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు 2.73 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఆహార భద్రత కార్డు లబ్దిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో స్థావరాలను ఏర్పాటు చేసుకుని బియ్యం నిలువ చేసినట్లు ఆయన తెలిపారు. స్వాదీనం చేసుకున్న బియ్యాన్ని మున్సిపాలిటీ పరిధికి చెందిన ఒక డీలర్కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. దాడులలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐలు ప్రశాంత్,అనిల్ పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం





**వెలుతురు మంచిర్యాల మార్చి 12**

బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 319 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 319 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత భీమిని వాస్తవ్యులు కీ.శే. సంగ్రాస్ ప్రమీల బాయి-భాస్కర్ రావు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు సంగ్రాస్ బాల సురేందర్ రావు, సంగ్రాస్ సంతోష్ కుమార్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కార్యవర్గ సభ్యులు పనాస వెంకటేష్, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికునికి విధులు నిర్వహిస్తూ ప్రమాదం

- **చూపుడువేలు కట్ అయింది**

**వెలుతురు మంచిర్యాల మార్చి 12**



మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా సింగరేణి బొగ్గు గని KK5 గని మొదటి షిఫ్ట్ లో గోలెం సాయి శివ అనే కార్మికుడు 4 సీమ్/MID/26 level దగ్గర దిగి ఉన్న టబ్ ఎక్కించె ప్రయత్నం లో టబ్ ఫ్రేమ్ కి రైల్ కి మద్య హ్యాండ్ ఇరకడం వల్ల కుడి చేయి మధ్య వేలు కట్ అవ్వడం జరిగింది హుటాహుటిన రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ

- **రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారుల సిబ్బంది పనితీరుకు మంచి పేరు కలదు**
- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్**





**వెలుతురు, మంచిర్యాల, మార్చి 12**

రామగుండం పోలీస్ కమిషణరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను నూతన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డఐజి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను కమిషనర్ సందర్శించి ముందుగా పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణ, విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలు, రౌడీ షీటర్ల బైండోవర్లు, కౌన్సిలింగ్ మొదలైన విషయాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...పోలీస్ అధికారులతో సిబ్బందితో మాట్లాడి పని తీరు గురించి తెలుసుకోవడం జరిగింది. మొన్న పోలీస్ కమిషనర్ లో సగం భాగానికి పైన మంచిర్యాల జోన్ విస్తరించబడి ఉంది. అందులో మంచిర్యాల పట్టణం కీలకమైన ప్రాంతం ఇక్కడ ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు కావున శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ విషయంపై అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలకు ఉత్తమైన, పారదర్శకత తో చట్ట బద్దత తో ఉత్తమ సేవలు అందించడం పై చర్చించడం జరిగిందన్నారు. మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసేది ఏమనగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా ఉంటాము. నిన్న రాత్రి రామగుండం, గోదావరిఖని ప్రాంతంలో తనిఖీ చేయడం జరిగిందన్నారు. పెట్రో కార్ సిబ్బందిని తనిఖీ చేసి అలర్ట్ చేయడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పారిశ్రామిక ప్రాంతం ఎక్కువగా ఉంది రాత్రి సమయం లో డ్యూటీ లకు వెళ్లే వాళ్ళు, ఇతర వ్యాపారం నిమిత్తం బయట తిరుగుతూ ఉంటారు కనుక ప్రజల సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కొరకు మా ఆఫీసర్స్ కూడా ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ కి మంచి పేరుంది, అధికారులకు సిబ్బందికి మంచి పనితీరు చేస్తారని దానితో ప్రజలకు మంచి పేరు ఉందని అధికారులు సిబ్బంది అందరు సమన్వయంతో మంచి టీమ్ లాగా పని చేస్తూ ప్రజలకు మంచి సర్వీస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, పట్టణ ఇన్స్ పెక్టర్ ప్రమోద్, మైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను దేవాలయంగా చూడాలి

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్**
- **విధుల్లో ఆసత్వం ప్రదర్శించకూడదు... ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.**
- **క్రమశిక్షణ నీ టర్న్ అవుట్ ఫిట్నెస్ తో ఆదర్శంగా ఉండాలి**
- **నేరాల నియంత్రణలో, ప్రజలకు మొదటగా అందుబాటులో ఉండే బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకం**

**వెలుతురు మంచిర్యాల మార్చి 12**



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ



కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., (డిఐజీ) హాజరై సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో చాలా వరకు పారిశ్రామిక ప్రాంతం..ఈ ప్రాంతంలో జరిగే ప్రతి విషయం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన సమాచారం ఉండాలి. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఒక టీంలో పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చు. నీట్ టర్న్ అవుట్, ఫిట్నెస్ తో, క్రమశిక్షణ తో ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలి. వాహనాలు ను కూడా మంచిగా మైంటెనెన్సు చేయాలి. వాహనం మీ రథం లాంటివి అప్పుడు అది మీకు రక్షణ గా ఉంటుందన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల విషయంలో కమ్యూనల్ సమస్యలనేవి ఒకటి కులాల, మతాల, గ్రూప్ ల మధ్య అలాంటివి మీ పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగినప్పుడు అక్కడ ముఖ్య మైన వారు ఎవరు గుర్తించాలి, కారణాలు తెలుసుకోవాలి వెంటనే సంఘటన స్థలాలను చేరుకోవాలి. ఇక్కడ పరిస్థితులను వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. మీరు చేసే డ్యూటీ 24ి7 అప్రమత్తంగా ఉండవలసి వస్తుంది. మీరు ఏదైనా సంఘటనకు సంబంధించి అలసత్వం ప్రదర్శించినట్లయితే లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించినట్లయితే క్షేత్రస్థాయిలో వారిని గుర్తించి రివార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేసినప్పుడే అధికారులకి మంచి పేరు వస్తుందన్నారు. నేరాల నియంత్రణలో,ప్రాపర్టీ సంబంధిత మరియు ఇతర నేరాల నియంత్రణ లో బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్స్ అధికారుల పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాదితులకి వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, సేవలు అందించాలని బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది, ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, అత్యవసర సేవలు అయిన రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, పట్టణాల, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబందించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది లేదా పెట్రోల్ వెహికల్స్ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు చేయవలసిన అంశాల గురించి సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. తమ ఏరియా పై సమగ్ర సమాచారం కలిగి ఉండి ఆ ప్రాంత ప్రజల రక్షణకు భరోసా కల్పించాలని అన్నారు. గస్తీ తిరుగుతున్న ఏరియా నుండి రిపోర్ట్ చేయబడిన అన్ని డయల్100 ఫిర్యాదులను నిర్ణిత సమయంలో అటెండ్ చేయడంతో పాటు బాధితులకు సత్వర సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ వర్టికల్స్ ఇంచార్జ్ లు బ్లూ క్లోట్స్ , పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుంది

- **బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, బాల్క సుమన్.**

**వెలుతురు మంచిర్యాల మార్చి 12**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక, ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందని, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ, అధ్యక్షులు, బాల్క సుమన్ అన్నారు. ఒక రైతు కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఎదుర్కొంటున్న ఇబ్బందులను చెబితే, ఆ వీడియోను రిలీజ్ చేసినందుకు, సీనియర్ మహిళా జర్నలిస్ట్, రేవతిని, ఉదయం 5 గంటలకు పోలీసులు వెళ్లి, ఇంటి మీద దాడి చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఒక రైతు కాంగ్రెస్ ప్రభుత్వంలో తను ఎదుర్కొంటున్న సమస్యలను, రికార్డు చేసి పోస్ట్ పెడితే, అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీడియా స్వేచ్ఛ అనేది లేకుండా పోయిందని, ఎమర్జెన్సీ తలపిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రభుత్వం చేస్తున్న దాడులను, వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ రేవతి ఫోను, లాప్టాప్ ను, తీసుకెళ్తూ, ఆఫీసును సైతం సీజ్ చేశారని, ఒక రైతు, తనకు రైతుబంధు రావట్లేదని, తన కష్టాలను చెప్పుకుంటే, వార్తను ప్రసారం చేసినందుకు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని, ఈ రాష్ట్రంలో ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు, మాట్లాడే హక్కు, జర్నలిస్టులకు వార్తలను రాసే హక్కు, ప్రసారం చేసే హక్కు, లేకుండా గొంతు నులిపేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

## రోడ్డు ప్రక్కన దుర్గంధం వెదజల్లుతున్న డంపు యార్డును వెంటనే తరలించండి

- **పరిసర ప్రాంతాలు ప్రజలు దోమలతో ఇబ్బందులు**
- **లేదంటే మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తాం.**
- **ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్.**



**వెలుతురు మంచిర్యాల మార్చి 12**

బెల్లంపల్లి పోచమ్మ చెరువు స్మశాన వాటిక వద్ద, అనధికారికంగా నిర్వహిస్తున్న డంపు యార్డును వెంటనే అక్కడి నుండి తొలగించాలని, లేదంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బెల్లంపల్లి పట్టణ ఆటో డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి కి సమీపంలోని ఐదు మండలాల్లోని ప్రజలు ఆ రహదారి వెంట రాకపోకలు సాగిస్తారని, దుర్వాసనతో సమస్యగా మారిన పోచమ్మ చెరువు స్మశాన వాటిక వద్ద ఉన్న డంపింగ్ యార్డ్, వెంటనే తొలగించాలని, వాహనదారులకే కాకుండా అతి సమీపంలో ఉన్న హాస్టల్ విద్యార్థులకు, డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు, ఆటోల ద్వారా నిత్యం వేల సంఖ్యలో ఆరు మండలాలకు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు, మున్సిపల్ సిబ్బంది పడేస్తున్న, చెత్త వల్ల దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నారని, ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని, వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని చెత్తను తొలగించకపోతే పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యేలోపున, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఐదు మండలాల ఆటోలను రోడ్డు కిరువైపులా నిలిపేసి ధర్నా కార్యక్రమం చేస్తామని రామ్ కుమార్, హెచ్చరించారు.

## శాంతికనీ గని, లాంగ్ వాల్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వద్దు.

- **పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు, విజ్ఞప్తి చేసిన రైతులు.**



**వెలుతురు మంచిర్యాల మార్చి 12**

మందమర్రి ఏరియాలోని శాంతికని గనిలో లాంగ్వాల్ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వద్దని, నిజామాబాదులోని, తెలంగాణ పొల్యూషన్, కంట్రోల్ బోర్డ్, రీజనల్ కార్యాలయంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, లక్ష్మణ్ ప్రసాద్ ను కలిసి రైతులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా, ప్రభావిత గ్రామాల్లో జరుగుతున్న కాలుష్యాలను, నష్టాలను, వివరించి లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ అనుమతులను ఇవ్వకుండా తద్వారా ప్రాజెక్టును రద్దు చేయాలని, కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాంగ్ వాల్ ప్రభావిత గ్రామాల రైతులు సంగతి కిరణ్ కుమార్, సింగతి సత్యనారాయణ, రామగౌని అశోక్ గౌడ్, సింగతి రవి, బాకం సుమన్, గోమాస వినోద్ కుమార్, సదువుల వెంకటరమణ, బుక్య రాజు, బోయినపల్లి మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల వేనారెడ్డిని ఘనంగా సన్మానించిన భానుపూరు బిల్డర్స్ అసోసియేషన్



**సూర్యాపేట వెలుతురు మార్చి 12:**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేణ రెడ్డిని భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వేణ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంతంగి దశరథ, అధ్యక్షులు కాతోజు శంకర్, ఉపాధ్యక్షులు ముశం హరి, ప్రధాన కార్యదర్శి sk అబ్దుల్ రహమాన్, సహాయ కార్యదర్శి నల్లగుంట్ల సాయి మేఘన మోహన్, కోశాధికారి ఓరుగంటి సంతోష్ కార్యవర్గ సభ్యులు కల్లూరు శ్రీనివాసులు.

## సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ గా అమృత




**హైదరాబాద్, మార్చి 12, ( వెలుతురు)**

ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసుకు సంబంధించి న్యాయస్థానం తుది తీర్పు వెల్లడించింది. 2018లో జరిగిన ఈ హత్యకు సంబంధించి మొత్తం 8 మందిని పోలీసులు నిందితులుగా గుర్తించారు. ఏ1 అయిన అమృత తండ్రి మారుతి రావు విచారణ జరుగుతుండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. మిగతా ఏడుగురిలో ఏ2, హంతకుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష పడింది. అమృత బాబాయ్ శ్రవణ్ సహా ఇతర దోషులకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్, ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు తీర్పుపై ప్రణయ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ప్రణయ్ హత్య కేసు తీర్పు వెలువడిన నేపథ్యంలో అమృత మరోసారి వార్తలోకి వచ్చింది. ఇంతకీ ఆమె ఏం చేస్తుంది? ఎక్కడ ఉంటుంది? అనే అంశాల మీద నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ప్రణయ్ హత్య సమయంలోనే ఆమె ప్రెగ్నెంట్. పరీక్షల కోసం అమృతను హాస్పిటల్ కు తీసుకెళు తుండగానే దుండగులు అతడిని హత్య చేశారు. అప్పుడు ఆమె 5 నెలల గర్భవతి. ఆ తర్వాత ఆమెకు ఓ బాబు పుట్టాడు. కొంతకాలం తర్వాత ఆమె అత్తామామల ఇంట్లోనే ఉన్నది. కొద్ది నెలల తర్వాత ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో మళ్లీ తన తల్లికి దగ్గర అయ్యింది.కొంతకాలం తర్వాత అమృత సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా మారింది. పలు రకాల బ్రాండ్లను సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రమోట్ చేస్తున్నది. తన ఛానెల్ లో వ్యక్తిగత జీవితం, కొడుకుతో గడిపే క్షణాలుతో పాటు లైఫ్ స్టైల్, ఫ్యాషన్ రంగాలకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నది. ఇన్ స్టా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఛానెల్ ద్వారా అనేక విషయాలను పంచుకుంటున్నది. ప్రస్తుతం అమృత కొడుక్కు సుమారు 6 ఏళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె తన తల్లితో కలిసి హైదరాబాద్ లోనే ఉంటుంది. అప్పుడప్పుడు మిర్యాలగూడకు వెళ్లి వస్తుంటారు. ఇందుకు సంబంధిచిన వీడియోలను అమృత సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంటుంది. ఇప్పుడిప్పుడే ప్రణయ్ హత్యకు సంబంధించిన చేదు జ్ఞాపకాలను ఆమె మర్చిపోయే ప్రయత్నం చేస్తున్నది. తన కొడుకుతో కలిసి సంతోషంగా జీవిస్తోంది.అమృతతో ప్రణయ్ కి స్కూల్ డేస్ నుంచే పరిచయం ఉంది. చిన్నప్పటి నుంచే స్నేహితులు. ఆ తర్వాత నెమ్మదిగా ఒకరిపై మరొకరికి ఇష్టం ఏర్పడింది. ఇద్దరూ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రేమలో పడ్డారు. పెళ్లి చేసుకుంటామని అమృత ఇంట్లో అడిగితే, ఆమె తండ్రి మారుతిరావు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో జనవరి 31, 2018లో ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రణయ్ మాల కులానికి చెందిన అబ్బాయి కాగా, అమృతది వైశ్య సామాజిక వర్గం. అమృత తండ్రి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనను కాదని పెళ్లి చేసుకున్నారనే కోపంతో మారుతిరావు కిరాయి హంతకులతో ప్రణయ్ ని హత్య చేయించాడు. ఈ కేసులో మారుతీరావును ఏ1గా చేర్చగా అతడి తమ్ముడు శ్రవణ్ ను ఏ6గా పేర్కొన్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి తుది తీర్పు వెల్లడైంది.

## ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**కోదాడ, మార్చి 12, ( వెలుతురు)**



యాసంగి సీజన్ లో సాగునీరు విడుదల చేయకపోవడంతో వరి పొలాల రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని సిపిఎం పార్టీ నాయకులు బుర్రి శ్రీరాములు అన్నారు.సూర్యాపేట జిల్లా మునగాల మండలం నెలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను,ఎస్సారెస్పీ కాలువను పరిశీలించారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు ముప్పై వేల రూపాయల నష్టపరిహారం కేటాయించలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కౌలు రైతులను సైతం ప్రభుత్వ ఆదుకొని నష్టపరిహారం అందించాలన్నారు. పంట పొలాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వ తీసుకోవాలని కోరారు.తక్షణమే ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు విడుదలచేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.రైతులకు నష్టపరిహారం అందికపోతే ఉద్యమం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పవన్ ఫ్యాన్స్ జగ్గారెడ్డికి సపోర్ట్ చేస్తారా

**మెదక్, మార్చి 12, ( వెలుతురు)**






సంగారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి నటనా రంగంలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే తాను సినిమా రంగంలోకి వస్తున్నానని జగ్గారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఓ ప్రేమ కథలో తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లుగా చెప్పారు. నా ఒరిజనల్ క్యారెక్టర్ కు సినిమాలోని రోల్ అద్దం పట్టేలా ఉంటుదని అందుకే సినిమాలో నటిస్తున్నానని తెలిపారు. పీసీసీ, సిఎం ల అనుమతి తీసుకుంటానన్నారు. అయితే ఈ సినిమా స్టోరీని ఇంత వరకూ వినలేదని.. ఈ ఉగాదికి సినిమా స్టోరీ వింటానన్నారు. వచ్చే ఉగాదికి సినిమా విడుదల కానుందని ముహుర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఎవరు తీస్తున్నారు.. దర్శకుడు ఎవరు అన్నది జగ్గారెడ్డి చెప్పలేదు కానీ.. ఒక వ్యక్తి కలిసి.. నా క్యారెక్టర్ కు తగ్గట్టుగా క్యారెక్టర్ ఉన్న సినిమా ఉందని చెప్పాడన్నారు. సినిమాలో నటించమని అడిగారన్నారు. ఇంటర్వల్ ముందు మొదలయ్యే పాత్ర, సినిమా చివరి వరకు ఉంటుందన్నారు. జగ్గారెడ్డి సీనియర్ నేత. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా పలు పార్టీల్లో పని చేశారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఆయన ఓడిపోయారు. గెలిచి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని ఆయన ఫీలవుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పదవి కోసం ఆయన గట్టిగానే ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే జగ్గారెడ్డి మాత్రం తనకు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించలేదని జెట్టి కుసుమకుమార్ కోసం ప్రయత్నించానని చెబుతున్నారు. పార్టీలో ఆయనకు పెద్దగా పని లేదు.. ప్రభుత్వంలోనూ ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. దాంతో రాజకీయంగా ఖాళీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన సినిమా రంగంపై అదీ కూడా నటనా రంగంపై దృష్టి పెట్టడం కాంగ్రెస్ వర్గాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో తనకు జగ్గారెడ్డి అంటే చాలా ఇష్టమని చెప్పారు. ఆయన స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దాడులు చేస్తున్నారని తెలిసినా సరే జగ్గారెడ్డి సమైక్యవాదం వినిపించారు. అందుకే ఒక మాట మీద నిలబడే నాయకుడు అని ఆయనను పవన్ అభినందించేవారు. ఇప్పుడు నేరుగా జగ్గారెడ్డి సినిమాల్లోకే ఎంట్రీ ఇస్తున్నారు. ఆయనకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అండగా నిలిచే అవకాశం ఉంది. సినీ ఇండస్ట్రీలో రామిరెడ్డి తర్వాత ఆ స్థాయి కటౌట్ ఉన్న విలన్ ఇప్పటి వరకూ లేరని .. సినీ ప్రేమికులు చెబుతూంటారు. ఇప్పుడు జగ్గారెడ్డి తన మొదటి సినిమాలో బలమైన ముద్ర వేస్తే.. చాలా సులువుగా ఆయన టాలీవుడ్ లో డిమాండ్ ఉన్న నటుడిగా మారే అవకాశం ఉంది. అయితే ఇది తన క్యారెక్టర్ కు దగ్గరగా ఉంది కాబట్టే అంగీకరించానని పూర్తి స్థాయిలో నటుడిగా మారే ఉద్దేశం లేదని జగ్గారెడ్డి అనుచరులకు చెబుతున్నారు. అయితే రాజకీయాలపై పూర్తిగా విముఖంగా ఉన్న ఆయన .. వారసులను ఇప్పటికే ప్రజల్లోకి పంపుతున్నారు. ఇక సినిమాలపై దృష్టి పెడతారేమో చూడాల్సి ఉంది.

# రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ

**హైదరాబాద్, మార్చి 12, ( వెలుతురు)**



తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా అధికార కాంగ్రెస్‌కు నాలుగు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ సీటు దక్కనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీ పదవులు దక్కనుండటంతో చాలా మంది ఆశలు పెట్టుకున్నారు.ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న వారంతా సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలు ఢిల్లీ పెద్దల వరకు విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. ఈసారి తమకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో సామాజికవర్గాల వారీగా, పార్టీ కోసం పనిచేసిన వారిలో ఎవరికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు దక్కుతాయని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు నిరాశపరిచే విషయం ఒకటి తెలిసిందట. నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒక ఎమ్మెల్సీ పదవిని కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ కోరుతోంది. పొత్తులో భాగంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ పదవులను ఇస్తామని హామీ ఇవ్వగా..ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఒక బెర్తును ఇవ్వాలని వారు కోరుతున్నారు. దీంతో మిత్ర ధర్మాన్ని పాటించి సీపీఐకి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటి సీపీఐకి వెళ్లినా.. మూడు ఎమ్మెల్సీ పదవులు ఉంటాయని సరిపెట్టుకున్నారు కాంగ్రెస్ నేతలు. అయితే ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో మరో ఎమ్మెల్సీ సీటు ఎంఐఎంకు వెళ్లే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గడువు ముగుస్తున్న ఐదు ఎమ్మెల్సీల్లో ఒకరు ఎంఐఎం నేత ఉన్నారు. దీంతో ఆ ఎమ్మెల్సీ సీటును తిరిగి నిలబెట్టుకునేందుకు ఎంఐఎం ప్రయత్నిస్తోందట.తమకు ఓ ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని ఎంఐఎం సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్‌తో ఉన్న విధంగానే ఫ్రెండ్లీగా ఉందామని, భవిష్యత్‌లో కలిసి ముందుకు వెళ్దామని ఎంఐఎం, సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం.భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎంతో దోస్తీ చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. లోకల్‌బాడీ, గ్రేటర్ ఎన్నికల్లో ఎంఐఎం సహకారం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. అందుకే ఒక ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలంటున్న ఎంఐఎం విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.సీపీఐ, ఎంఐఎంకు చెరో ఎమ్మెల్సీ సీటు కేటాయించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి దాదాపు నిర్ణయం తీసుకోగా.. అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టి అనుమతి తీసుకోనున్నట్లు సమాచారం. ఇలా నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు పోగా మిగిలిన రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ ఉండటంతో ఎవరికి ఇవ్వాలన్నదానిపై తర్జనభర్జన కొనసాగుతోందట.ఆ రెండు సీట్ల కోసం దాదాపు పది మంది హస్తం నేతలు రేసులో ఉన్నారు. కొందరు ఆశావహులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సఖ్యతతో ఉంటూ లాబీయింగ్ చేస్తుంటే మరికొందరు ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేస్తున్నారట. ఆ రెండు బెర్తుల్లో పదవులు పొందే హస్తం పార్టీ అదృష్టవంతులు ఎవరో చూడాలి మరి.

# సర్కార్ తెలంగాణది.. ఆధిపత్యం కేంద్రానిది

**హైదరాబాద్, మార్చి 12, ( వెలుతురు)**



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే, ఆ పార్టీకి రాజకీయంగా లాభమా, నష్టమా అని ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికీ, దాని చుట్టూ కేంద్రమే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైకమాండ్‌ను కలవడానికి మాత్రమే ఢిల్లీ వెళ్లేవారు. కానీ, రేవంత్ రెడ్డి హైకమాండ్‌ను కలవడం కంటే కేంద్ర మంత్రులతో భేటీల కోసమే ఎక్కువగా వెళ్తున్నారు. ప్రధానమంత్రిని కలిసేందుకు ఆయన తరచూ ప్రయత్నిస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి కలుస్తూ వస్తున్నారు. అంతేకాక, కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినప్పుడు వారిని ఇంటికి ఆహ్వానించి సన్మానిస్తున్నారు. అలా కుదరనప్పుడు విమానాశ్రయానికి పంపి స్వాగతం పలుకుతున్నారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తనకు పరిచయం ఉన్న కేంద్ర నేతలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా వెళ్లి కలిసి, పరిచయాలను విస్తరించుకుంటున్నారు. మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇతర మంత్రులు కూడా ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఎవరితోనైనా భేటీ అవుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనల వల్లే కొన్ని పనులు సాధ్యమవు తున్నాయని వారి వాదన. అయితే, కాంగ్రెస్ మంత్రులు, సీఎం ఇలా అవసరానికి మించి కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తే, రాష్ట్ర నేతలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ, తమ నిజాయితీపై హైకమాండ్‌కు ఎలాంటి సందేహం రాదన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు తమ పనులను కొనసాగిస్తున్నారు. కానీ, కొన్ని విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం తమ చేతుల్లోంచి జారిపోతుందేమోనన్న ఆందోళన హైకమాండ్‌లో కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయపడు తున్నారు.

# నిండా ముంచుతున్న మొక్కజొన్న

**వరంగల్, మార్చి 12, ( వెలుతురు )**



జన్యుమార్పిడి ఆహార పంటలు పర్యావరణానికి చాలా డేంజర్. ఎందుకంటే అది పర్యావరణంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుందో ఊహించడం కష్టం. సంప్రదాయ మొక్కలకు సమస్య. కానీ మారుమూల ప్రాంతాల్లో విత్తనోత్పత్తి కోసమంటూ రహస్యంగా ప్రయోగాలు చేస్తుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ములుగు జిల్లా వెంకటాపూర్ పరిసరాల్లో మొక్కజొన్న సాగు జోరుగా సాగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ చేతులెత్తేయడంతో మ్యాటర్ మొత్తం బయటపడింది. ఈ మొక్కజొన్న సాగు చుట్టూ ఎన్నో డౌట్లు అలాగే ఉన్నాయి. జవాబులే రావాల్సి ఉంది.ఈ మొక్కజొన్న పొత్తుల్ని చూడండి.. ఇది సీడ్స్ ఉత్పత్తి కోసమంటూ ఏజెన్సీ ఏరియాల్లో పండిస్తున్న పంట. సీడ్స్ కోసం పత్తి అయినా మరొకటైనా రైతులతో ఒప్పందాలు చేసుకుని పండించడం ఒకెత్తు. కానీ ఇక్కడ మాత్రం ఇవేవీ లేవు. అంతా సీక్రెట్. సీడ్స్ తేవడం, స్థానిక రైతులకు పండించాలని చెప్పడం, పంట మొత్తం కొంటామని నమ్మించడం ఇదే జరుగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ అడ్రస్ లేకుండా పోవడం రైతులు రోడ్డెక్కడంతో కార్న్ సీడ్స్ చుట్టూ డార్క్ సీక్రెట్స్ అన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి.గద్వాల్, ఉమ్మడి మహబూబ్ నగర్ ఏరియాల్లో అక్కడక్కడ కాటన్ సీడ్స్ కోసం పంట పండిస్తుంటారు. కానీ ములుగు జిల్లాలో మాత్రం మొక్కజొన్న సీడ్స్ కోసమంటూ ప్రయోగాలు చేస్తున్నారా.. లేకుంటే ఇది జన్యుమార్పిడి మొక్కజొన్న పంటా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే జన్యుమార్పిడి ఆహార పంటలు పండించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాలి. ఇష్టంవచ్చినట్లు చేయడానికి వీల్లేదు. ఎందుకంటే జీన్ మోడిఫైడ్ సీడ్స్ తో బయో డైవర్సిటీకి ముప్పు ఉంటుంది. మనం తినే ఫుడ్స్ లో మారిపోయి అది ఆరోగ్యంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో అంచనా వేయడం కష్టం. అందుకే వీటి అనుమతుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. మెయిన్ క్వశ్చన్ ఏంటంటే.. ములుగు ఏరియాలో పండిస్తున్న మొక్కజొన్న క్రాప్ జెనెటికల్లీ మోడిఫైడా కాదా అన్నది ఒకటి.. సీడ్స్ కోసమే పండిస్తున్నారా అన్నది ఇంకొకకటి. ఒకవేళ సీడ్స్ కోసమే పండిస్తే అనుమతులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు ఎక్కడ? ఒకవేళ జన్యుమార్పిడి విత్తనాలను నేరుగా తీసుకొచ్చి సాగు చేయిస్తుంటే ఆ అనుమతులు ఏవి? అన్నది కీలకంగా మారాయి. ములుగు ఏరియాలో సాగవుతున్న మొక్క జొన్న క్రాప్ చుట్టూ సవాలక్ష డౌట్లు పెరుగుతున్నాయి. ఒక్కసారి ఈ విత్తన బ్యాగ్ చూడండి.. దీనిపై పేరు లేదు ఊరు లేదు. జస్ట్ ఒక కోడ్ మాత్రమే ఉంది. ఇది కూడా పెద్ద డౌట్. రైతులు చెబుతున్నదాని ప్రకారం ఈ సీడ్స్ అన్నీ విదేశాల నుంచే వస్తున్నాయంటున్నారు. అదే జరిగితే క్వారంటైన్ ఎటు వెళ్లింది.. చెకింగ్స్ ఏమి చేశారు.. ఇక్కడిదాకా ఎలా వచ్చాయి అన్నది కీలకంగా మారుతున్నాయి.అడ్రస్ లేకుండా వెళ్లిన సీడ్ ఆర్గనైజర్స్ ను పట్టుకుంటేనే అసలు నిజాలు తెలుస్తాయంటున్నారు. నిజానికి బీటీ కాటన్ చాలా మందికి తెలుసు. గతంలో పత్తి దిగుబడులు రాక చీడపీడల కారణంగా రైతులు చాలా నష్టపోయే వారు. కానీ బీటీ ఎప్పుడైతే ఎంటర్‌అయిందో పత్తి దిగుబడులు పెరిగాయి. చీడపీడల బాధలు తప్పాయి. బీటీ అంటే బాసిల్లస్ థురెంజియెన్సిస్. ఇందులో క్రై2 ఏసీ అనే జన్యువు కీలకంగా ఉంటుంది. ఇది పత్తిని ఆశించే పురుగు పత్తి ఆకును తినగానే చనిపోయేలా చేస్తుంది. విషపూరితం అన్న ఇది వాణిజ్య పంట అయిన పత్తికి వర్కవుట్ అయింది. అదే ఆహార పంటల్లో ఇలా జన్యుమార్పిడి చేస్తే అది తినే జనాలు, పశు పక్ష్యాదులపై ఎలాంటి డేంజర్ ఎఫెక్ట్ చూపుతుందన్నది క్వశ్చన్ మార్క్. అందుకే వీటి అనుమతులు అంత సులువుగా రావుకానీ మొక్కజొన్నపై చాలానే కుట్రలు జరుగుతున్నాయనడానికి ఇదొక ఎగ్జాంపుల్ మాత్రమే. గతేడాది తమిళనాడులో కూడా ఈ జన్యుమార్పిడి మొక్కజొన్న క్రాప్ చుట్టూ పెద్ద రగడే నడిచింది. 2021 మార్చిలో మొక్కజొన్న సహా 24 ఆహార పంటలను దిగుమతి చేసుకోవడానికి జీఎం %-% ఫ్రీ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. ఒక పంట జన్యుమార్పిడా కాదా అన్నది పాలిమరేజ్ చైన్ రియాక్షన్ పద్ధతిలో తెలుస్తుంది. ఇటీవలే నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ సైంటిస్టులు సమర్పించిన జర్నల్ లో భారత్ లో మొక్కజొన్న ప్రాసెస్డ్ ఫుడ్ ఐటమ్స్ లో జన్యుమార్పిడి చేసిన ఆనవాళ్లను గుర్తించారు. జీఎం పాజిటివ్ వచ్చింది. ఇది ఆందోళనపరిచే విషయం. ఇదే సీన్ ములుగు జిల్లా ఏజెన్సీలో రిపీట్ అయిందా అన్నది శాంపిల్స్ టెస్ట్ చేస్తేనే బయటకు వస్తుందంటున్నారు. ములుగు జిల్లాలో బీటీ మొక్కజొన్న సాగు చేస్తున్నామన్న విషయం అక్కడి గిరిజన రైతులకు కూడా తెలియదు. కొన్ని విత్తన కంపెనీల పేర్లతో కొంతమంది ఆర్గనైజర్లు, ఏజెంట్లు వేసిన ఉచ్చులో పడ్డారు అక్కడి అమాయక రైతులు. మొక్కజొన్న విత్తనాలను సాగు చేస్తే ఎకరాకు 4 టన్నుల పంట దిగుబడి వస్తుందని.. భారీగా ఆదాయం వస్తుందని ఆశ చూపించడంతో.. దాదాపు 5 నుంచి 6 వేల ఎకరాల్లో విత్తనాల కోసమే మొక్కజొన్న సాగు చేశారు అక్కడి రైతులు. కానీ పంట కోసే సమయానికి చూస్తే.. కనీసం ఎకరాకు 3 నుంచి 4 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అంతేకాదు.. ఇక్కడ బీటీ సాగు చేస్తున్నారేమో అన్న అనుమానాలను బలపరచడానికి మరికొన్ని సాక్ష్యాలు కనిపిస్తున్నాయి.విత్తన కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు, ఏజెంట్లు.. రైతులతో మాట్లాడి ఇదిగో ఈ విత్తనాలను నాటించారు. కానీ అధికారికంగా ఎలాంటి అగ్రిమెంట్లు చేసుకోలేదు. రాతపూర్వకంగా ఏ కంపెనీ విత్తనాలను ఇస్తున్నారు.. ఎలా సాగు చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎంతకు పంటను కొంటారన్నది లేదు. పైగా రైతులకు విత్తనాలను సరఫరా చేసిన ప్యాకెట్లపై ఏ కంపెనీ పేరు గానీ, సింబల్ గానీ లేదు. కేవలం కొన్ని కోడ్ నెంబర్లు వేసిన తెల్ల సంచుల్లో విత్తనాలను ప్యాక్ చేసి ఇచ్చారు. ఏజెంట్ల మాటలు నమ్మి సాగు మొదలుపెట్టేశారు. కంపెనీ పేర్లను చెప్పి.. పొలాల్లో బోర్డులు కూడా పెట్టలేదు. గిరిజన ప్రాంతాల్లో అదీ చదువు అసలే రాని రైతుల పొలాల్లోనే ఎందుకు వీటిని సాగు చేస్తున్నారు? దిగుబడి రాలేదని తెలిశాక.. విత్తనాలు సరఫరా చేసిన ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఎందుకు పరారయ్యారు?ఈసారి మొక్కజొన్న పొత్తుకు గింజలు రాకపోవడంతో ఏజెంట్లు పంట కొనలేదు. నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతుల ఆందోళన చేయడంతో మ్యాటర్ అంతా బయటకు వచ్చింది. సంప్రదాయ విత్తనాల తయారీ రైతుల చేతి నుంచి ఎప్పుడో బడా కంపెనీల చేతిలోకి వెళ్లిపోయింది. గతంలో రైతులు విత్తును దాచుకునే వారు. కానీ ఇప్పుడు కంపెనీలు అమ్మినవే కొనే పరిస్థితి వచ్చింది. అయితే చాలా కంపెనీలు డైరెక్ట్ గా రంగంలోకి దిగకుండా దొంగచాటుగా ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. జీవ వైవిధ్యాన్ని ప్రభావితం చేసేలా ఏ ప్రయోగం చేసినా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని బయోలాజికల్ డైవర్సిటీ చట్టం 2002 చెబుతోంది.ఇప్పుడు ప్రశ్న ఏంటంటే సీడ్ ఆర్గనైజర్ ఎవరు.. ఏ కంపెనీ కోసం పని చేస్తున్నారన్నది తేలాలంటున్నారు. ఇల్లీగల్ జీఎం అయితే పర్యావరణానికి ప్రమాదమని గుర్తు చేస్తున్నారు. ఇది విత్తన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఇలా విత్తనాల కోసమే పంటలు సాగు చేయిస్తుంటే రిజిస్టర్ చేసుకోవాలి. అప్పుడు రైతులకు పక్కాగా నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి రిజిస్ట్రేషన్ లేకుండా, కాంట్రాక్ట్ లేకుండా ఆర్గనైజర్స్ రంగంలోకి దిగుతుంటారు. అటు విత్తన కంపెనీలు కూడా డైరెక్ట్ గా రైతులతో డీల్ చేయవు. మధ్యవర్తులను రంగంలోకి దింపుతాయి. బయోడైవర్సిటీ చట్టం ప్రకారం ఉల్లంఘనలు రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష, 5 లక్షల జరిమానా ఉంటుంది. ఇది ఎంత లెక్క, అందులోనూ దీన్ని నిరూపించి చట్టం ముందు పెట్టే పరిస్థితి ఉందా?

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

- గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

- ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**
సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. ‘నిప్పు కోడి’ అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను ’నిప్పుకోడి’ అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి‘ అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

# బెంగళూర్ లో ఐటీ ఉద్యోగుల ఆందోళన బాట

**బెంగళూరు, మార్చి 12, ( వెలుతురు)**




దేశంలో గత కొన్నిరోజులుగా ఉద్యోగుల పని గంటలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా.. ఆ తర్వాత ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఏకంగా వారానికి 90 గంటలు పనిచేయాలని పేర్కొనడం మరిన్ని తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల నుంచి రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నారాయణమూర్తి, ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ లాంటి ప్రముఖులు.. పని గంటలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యోగులు.. దేశంలోనే సిలికాన్ సిటీగా పేరు గాంచిన కర్ణాటక రాజధాని బెంగళూరులో రోడ్డెక్కారు.ఇటు ఉద్యోగం.. అటు కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకోలేక తీవ్ర సతమతం అవుతుంటే.. అదనపు గంటలు పని చేయాలని పరిశ్రమ పెద్దలు పిలుపునివ్వడంపై టెక్ ఉద్యోగులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు తమ అభిప్రాయాలను కేవలం సోషల్ మీడియాలో వెల్లడించి.. తమ నిరసన వ్యక్తం చేయగా.. ఇప్పుడు ఏకంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా బెంగళూరు నగరంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఇటీవల ఐటీ ఉద్యోగులు ధర్నా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ టెకీల ఆందోళనకు కార్మిక సంఘాల యూనియన్ అయిన సీఐటీయూ మద్దతు తెలపడంతో ఐటీ ఉద్యోగుల ఆందోళనలు మరింత తీవ్ర రూపం దాల్చినట్లు అయింది.టెక్ ఉద్యోగులు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలని పలు కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు పేర్కొంటున్నారు. అదే సమయంలో ఉద్యోగుల పని గంటలను ఇప్పుడు ఉన్న 8 గంటల నుంచి 14 గంటలకు పెంచాలని.. బెంగళూరులోని కంపెనీలు కర్ణాటకలో అధికారంలో ఉన్న సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. దీంతో ఐటీ ఉద్యోగులు కన్నెర్ర చేసి.. పని గంటలకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని విప్పాయి. ఆరోగ్యకరమైన పని గంటలు-జీవన సమతుల్యత ప్రతి ఉద్యోగి హక్కు అనే నినాదంతో టెకీలు ఇప్పుడు బెంగళూరు నగరంలో ఆందోళన బాట పట్టారు.అయితే టెక్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ మద్దతుగా నిలిచింది. దీంతో ఈ పని గంటల ఉద్యమం క్రమంగా మరింత తీవ్రతరం కాబోతున్నదా అనే చర్చ ఇప్పుడు కర్ణాటకలోని రాజకీయ, కంపెనీల్లో నెలకొంది. ఐటీ ఉద్యోగ సంఘం గతేడాదే కర్ణాటక కార్మిక శాఖ మంత్రికి పని గంటల విషయంలో కంపెనీల ప్రవర్తన, తమ సమస్యలపై మెమోరాండం సమర్పించింది. అయినా సమస్యలు పరిష్కారం కాకపోగా.. అదనపు పని గంటలు అందుబాటులో ఉండాలని ఆయా సంస్థలు సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాయంటూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.


# జియోను చావుదెబ్బకొట్టిన ఎయిర్ టెల్

**బెంగళూరు, మార్చి 12, (వెలుతురు)**
ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా డిస్నీ గ్రూప్ కు చెందిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ జట్టు కట్టింది. ఇవి రెండు కలిసి జియో హాట్ స్టార్ గా ఏర్పడ్డాయి. వినోద రంగంలో ఇవి రెండు పెద్ద సంస్థలు కావడంతో.. పోటీ సంస్థలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాయి.ఎంటర్టైన్మెంట్ రంగంలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఎయిర్టెల్ వంటివి కూడా ఉన్నాయి. జియో హాట్ స్టార్ కలయికతో పై సంస్థలు ఒకింత కలత చెందాయి. మార్కెట్ మొత్తాన్ని జియో హాట్ స్టార్ దున్నేస్తుందని భయపడ్డాయి. అయితే ఇందులో ఎయిర్టెల్ ముందుగానే మేల్కొంది. జియో హాట్ స్టార్ తో ముప్పు రాకముందే సరికొత్త ప్రణాళిక రూపొందించింది. ప్రపంచ ధనవంతుడు ఎలాన్ మస్క తో జట్టు కట్టింది. మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్‌అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.. దీనిద్వారా స్టార్ లింక్ శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ఎయిర్టెల్ భారత్ లో అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను ఎక్స్చేంజ్ ఫైలింగ్ లో ఎయిర్టెల్ వివరించింది.. స్టార్ లింక్ కు భారత్ లో ఉన్న నిబంధనలకు లోబడి ఈ ఒప్పందం ఉంటుందని ఎయిర్టెల్ వెల్లడించింది.. ఇరు సంస్థల సంబంధించి ఇటీవల ఒప్పందం కుదరడంతో.. పరస్పరం సహకరించుకుంటామని అంగీకారం తెలిపాయి.. దీని ద్వారా భారత్లో ఎయిర్టెల్ కస్టమర్లకు స్టార్ లింక్ సేవలు అందుతాయి. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీ యూజర్లకు లభిస్తుంది. ప్రపంచ స్థాయి హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలు యూజర్లకు లభిస్తాయి. మారుమూల గ్రామాలకు సైతం వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు లభిస్తాయి.. ఈ ఒప్పందంలో భాగంగా ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి స్టార్ లింక్ పరికరాలను యూజర్లకు అందిస్తాయి. హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తారు. స్టార్




లింక్ ద్వారా ఎయిర్టెల్ తన నెట్వర్క్ ను విస్తరిస్తుంది. నెట్వర్క్ సామర్థ్యాలను పెంచుకుంటుంది. స్పేస్ ఎక్స్ కూడా ఎయిర్టెల్ కు క్షేత్రస్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటుంది.అమెరికాతో పోల్చుకుంటే భారత్లో ఎంటర్టైన్మెంట్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. దీని ఆధారంగా ప్రతి ఏడాది లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా హాట్ స్టార్ తో జట్టు కట్టింది. భారతదేశంలోనే ఈ ఎంటర్టైర్మెంట్ పరంగా అతిపెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ఇందులో అపరిమితమైన కంటెంట్ యూసర్లకు లభించనుంది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో.. త్వరలో ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ఇవి రెండు కలిసి బలమైన సంస్థగా ఏర్పడతాయని తెలుస్తోంది. ఇప్పుడైతే వేగవంతమైన నెట్వర్క్ మీద దృష్టి సారించి.. ఆ తదుపరి ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ప్రవేశించాలని ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ భావిస్తున్నాయి. జియో రాకముందు మార్కెట్లో ఎయిర్టెల్ దే ఆధిపత్యం ఉండేది. జియో వచ్చిన తర్వాత ఎయిర్టెల్ మార్కెట్ ను కోల్పోవడం మొదలుపెట్టింది. అయితే ఇప్పుడు స్పేస్ ఎక్స్ తో కలిసి జియో నెట్వర్క్ ను మాత్రమే కాకుండా.. జియో హాట్ స్టార్ పై కూడా ప్రతీ కారం తీర్చుకోవాలని ఎయిర్టెల్ భావిస్తోంది. “వేగవంతమైన నెట్వర్క్ త్వరలో సాధ్యమవుతుంది.. తర్వాత ఎంటర్టైన్మెంట్ రంగంలో అసలైన సినిమా మొదలవుతుందని” ఎయిర్టెల్ వర్గాలు చెబుతున్నాయి.

# క్యాబినెట్‌లోకి రాములమ్మ?



**హైదరాబాద్, మార్చి 12, ( వెలుతురు)**
కాంగ్రెస్ ఎమ్మెల్సీగా అనూహ్యంగా విజయశాంతి పేరును తెరమీదకు తెచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ప్రకటించిన మూడు పేర్లలో అద్దంకి దయాకర్ మినహా శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఉంటాయని ఎవరూ పెద్దగా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. కానీ హఠాత్తుగా రాములమ్మను రంగంలోకి దించడం వెనుక కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వేసిందంటున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవితకు దీటుగా ఉండే మహిళానేతగా విజయశాంతిని ప్రొజెక్ట్ చేయబోతోందట కాంగ్రెస్. అటు మండలిలో..ఇటు ప్రజాక్షేత్రంలో కవితను సమర్థవంతంగా విజయశాంతి ఎదుర్కొంటారన్న భావిస్తున్నారట కాంగ్రెస్ నేతలు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విజయశాంతి సైలెంట్‌గా ఉంటున్నారు.ఓ రకంగా రాజకీయాలకు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆమె పెద్దగా యాక్టీవ్‌గా లేరనే చెప్పాలి. అప్పుడప్పుడు పలు అంశాలపై ట్వీట్స్ చేయడం తప్పితే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే మానేశారు రాములమ్మ. ఇదిగో ఇలాంటి సమయంలోనే అనూహ్యంగా ఎమ్మెల్సీగా విజయశాంతి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.అయితే అంతా అనుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని హఠాత్తుగా ఏమి రంగంలోకి ఏమీ దింపలేదని తెలుస్తోంది. పక్కా ప్రణాళికతో, ముందు చూపుతోనే రాములమ్మను తెరపైకి తీసుకువచ్చారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కూతురు కవిత చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు.అన్ని రాజకీయ అంశాల్లో తనదైన స్టైల్లో స్పందిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మండలి నుంచి మొదలు అన్ని సందర్భాల్లో తీవ్రస్థాయిలో ఎండగడుతూ వస్తున్నారు. శాసనమండలిలో కవిత లేవనెత్తే అంశాలపై అధికార పక్షం సమర్థవంతంగా స్పందించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అందుకే కవితకు దీటుగా ఉండే మహిళా నేత అవసరం ఉందని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని తెరపైకి తీసుకొచ్చిందని అంటున్నారు.శాసనమండలిలో కవిత ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉండగా..ఇప్పుడు విజయశాంతి కూడా ఎమ్మెల్సీగా మండలిలో అడుగుపెట్టబోతున్నారు. దీంతో ఇకపై మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే చర్చలు రసవత్తరంగా మారనున్నాయని భావిస్తున్నారు. మండలిలోనే కాకుండా రాజకీయంగా పలు అంశాల్లోనూ కవితను రాములమ్మ దీటుగా ఎదుర్కొని, అన్ని విషయాలలో సమర్థవంతంగా సమాధానం చెబుతారని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సమయంలో, విమర్శలు చేయడంలోనూ కవితను ఎదుర్కోవడంలో విజయశాంతి వాక్చాతుర్యం పనిచేస్తుందని కాంగ్రెస్ నేతలు ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అంతే కాదు గతంలో బీఆర్ఎస్‌లో కేసీఆర్‌తో కలిసి పనిచేసిన రాములమ్మ .. గులాబీ పార్టీని కూడా అన్ని అంశాల్లో కార్నర్ చేయడంలో సక్సెస్ అవుతారని అంచనా వేస్తున్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను రాజకీయంగా దీటుగా విమర్శించే మహిళా నేతగా రాములమ్మను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశం లేకపోలేదని టాక్ గాంధీభవన్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాములమ్మను పార్టీలో చేర్చుకున్నప్పుడు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారట హస్తం పార్టీ పెద్దలు.అటు హామీని అమలు చేయడంతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మీద బాణాలు ఎక్కుపెట్టేందుకు రాములమ్మ వాక్చాతుర్యం పనికొస్తుందని భావించారట కాంగ్రెస్ నేతలు. విజయశాంతి బీఆర్ఎస్‌ను ఎంతవరకు కార్నర్ చేయగలుగుతారో చూడాలి మరి.

# అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ

**అదిలాబాద్, మార్చి 12, ( వెలుతురు)**
ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలిచింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునఃప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు.ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడింది. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం- భగ్గుమంటున్న జనంఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడింది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ ఆనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతోమంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల



ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన X ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమయ్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారుయ సీసీఐని పునరుద్ధరించకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామమాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు. లేదంటే సీసీఐని పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, సీసీఐ సిమెంట్ పరిశ్రమ గురించీ ప్లాంట్‌కు సొంత భూమి ఉంది. సిమెంట్ ఉత్పత్తికి ముడి పదార్థం, సున్నపురాయి సరిపడ ఉంది. అందుకే పరిశ్రమను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

cinema

# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు

తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా

**వసూళ్లు రాబట్టడం విశేషం.**


ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. 'ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.





## రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్

హిట్లు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






## ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'




హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

## నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

### పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా

కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మిర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.



## కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

### కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ



బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు. దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.



## ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివిరిక అండ

### కిరణ్ అబ్బవరం హామీ

యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకొచ్చాడు.

## దొంగలు కాదు..ఘరానా దొంగ పన్నాగం

- వ్యాపారి ఇంట్లో చోరీకి మరో వ్యాపారి ప్లాన్
- కూపీలాగడంతో వ్యవహారం బట్టబయలు



**చిత్తూరు,మార్చి12( వెలుతురు):**

చిత్తూరులో కాల్పుల ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓ ప్రముఖ వ్యాపారి ఇంట్లో మరో ప్రముఖ వ్యాపారి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తూరులోని గాంధీరోడ్డులో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. లక్ష్మి సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ యజమాని చంద్రశేఖర్ ఇంట్లోకి దొంగల ముఠా చొరబడింది. రెండు తుపాకులతో వారు గాల్లోకి కాల్పులు జరిపారు. యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకుని ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో యజమాని చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చంద్రశేఖర్ ఇంట్లో దోపిడీకి ఎస్ఎల్‌వీ ఫర్నీచర్ యజమాని ముఠాను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. కర్ణాటక, ఉత్తారాదికి చెందిన దుండగులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు. రబ్బర్ బు÷-లలెట్లు వినియోగించే తుపాకులతో ఇంట్లో దోపిడీకి యత్నించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రెండున్నర గంటల పాటు ఆపరేషన్ నిర్వహించారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

## బస్సులు ఢీకొన్నప్రమాదంలో ఇద్దరు మృతి

- మంత్రి జనార్దన్ రెడ్డి దిగ్భ్రాంతి



**అమరావతి,మార్చి12( వెలుతురు):**

అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటం.. 40 మందికి తీవ్ర గాయాలు కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మంత్రిక్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు సూచించిన మంత్రి ప్రమాద ఘటనపై జిల్లా అధికారులను ఆరా తీసిన మంత్రిఇటువంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.

## వర్రా రవీందర్‌రెడ్డికి14 రోజుల రిమాండ్



**జగ్గయ్యపేట,మార్చి12( వెలుతురు):**

వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డికి జగ్గయ్యపేట కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కడప కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న రవీందర్‌రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీసులు పీటీ వారెంట్‌పై మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వైఎస్సార్ జిల్లా పులివెందులకు చెందిన రవీందర్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అసభ్యకర పోస్టులు పెట్టారనే ఫిర్యాదుల మేరకు అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా షేర్‌మహమ్మద్‌పేటకు చెందిన ఎనికే గోపి ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు వర్రాపై ఐటీ యాక్ట్ ప్రకారం వివిధ సెక్షన్ల కింద కేసు పెట్టారు. ఈ కేసులో భాగంగా చిల్లకల్లు పోలీసులు కడప జైలుకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ముందుగా కడప జైలు అధికారులు వర్రాకు వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం జగ్గయ్యపేట పోలీసులకు అప్పగించారు. బుధవారం ఆయన్ను జగ్గయ్యపేట కోర్టులో ప్రవేశ పెట్టగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ వధించారు. అనంతరం జగ్గయ్యపేట సబ్‌జైలుకు ఆయన్ను తరలించారు.

## మండలిలో వాయిదా తీర్మానాల గొడవ

- చర్చలకు వైకాపా పట్టు..సభ కాసేపు వాయిదా

**అమరావతి,మార్చి12( వెలుతురు):**




ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభం కాగానే వాయిదా తీర్మానలపై చర్చకు వైకాపా పట్టుబట్టింది. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ పదినిముషాలు సభను వాయిదా వేశారు. సభ మొదలైన వెంటనే వైసీపీ సభ్యుల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో విద్యారంగ సమస్యలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేన్‌రాజు తిర్కరించారు. దీంతో వాయిదా తీర్మానంపై చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన , ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులపై నినాదాలు చేశారు. అంతే కాకుండా ఛైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసనకు దిగారు వైసీపీ ఎమ్మెల్సీలు. దీంతో సభలో రచ్చ చోటు చేసుకుంది. వైసీపీ ఆందోళనపై మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. షార్ట్ డిస్కషన్‌లో అన్నీ చర్చిద్దామన్నారు. రూ.4,500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీలు పెంచుతారు.. వాళ్లే ధర్నా చేస్తారంటూ మండిపడ్డారు. అయితే మంత్రి చెప్పినప్పటికీ వైసీపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. దీంతో వైసీపీ సభ్యుల ఆందోళన నేపథ్యంలో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్

- మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన పూర్తి చేయలే
- కేంద్రం రుణం, గ్రాంట్ల రూపంలో 4900 కోట్లు మంజూరు
- జగన్ చేతకానితనం రుజువయ్యిందన్న మంత్రి సత్యకుమార్

**అమరావతి,మార్చి12( వెలుతురు):**



రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లిచ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మేరకుమాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15? మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ÷రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు. నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనా సిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కాలేజీలెలా ప్రారంభించాలని ప్రశ్నించారు. ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని నిలదీశారు. నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. మరీ ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15,000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితమని.. ఇదీ నాలుగేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమంటూ విరుచుకుపడ్డారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో జగన్‌మోహన్ రెడ్డే చెప్పాలని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

# మోహన్‌బాబుతో మాకెలాంటి భూ లావాదేవీలు లేవు

- సౌందర్య ఆస్తులతో మంచు కుటుంబానికి సంబంధం లేదు
- ఆరోపణలను తోసిపుచ్చిన సౌందర్య భర్త రఘు

**హైదరాబాద్,మార్చి12( వెలుతురు):**



సినీ నటులు మంచు మోహన్ బాబు, సౌందర్య ఆస్తి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి సంబంధించిన ఆరు ఎకరాల భూమిని సౌందర్య నుంచి ఆయన అక్రమంగా లాక్కున్నారని, అలాగే సౌందర్యను మోహన్ బాబు హత్య చేయించారంటూ ఖమ్మం జిల్లా పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. ఈ వార్త ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. అయితే దీనిపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య మరణంలో మోహన్ బాబు లేదని, తమ ఆస్తిని ఆయన లాక్కున్నారనే ఆరోపణలను రఘు ఖండించారు. హైదరాబాద్‌లోని ఆస్తి విషయమై కొన్ని రోజులుగా తప్పుడు వార్తలు వస్తున్నాయని ఆయన అన్నారు. అవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. తన భార్య సౌందర్య నుంచి మోహన్ బాబు అక్రమంగా పొందిన ఆస్తి ఏదీ లేదని రఘు తేల్చి చెప్పారు. తనకు తెలిసినంత వరకూ మోహన్ బాబుతో తాము ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. మోహన్ బాబుతో తమకు 25 ఏళ్లుగా బలమైన మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన భార్య, బావ, అలాగే ఇరుకుటుంబాలు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఆస్తి వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, తమ నుంచి ఆయన ఎలాంటి ఆస్తులూ స్వాధీనం చేసుకోలేదని మరోసారి సుస్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయె?ద్దని కోరుకుంటున్నట్లు రఘు విజ్ఞప్తి చేశారు. కాగా, 17 ఏప్రిల్ 2004న లోక్ సభ ఎన్నికల ప్రచారానికి హెలికాప్టర్‌లో వెళ్తూ ప్రముఖ నటి సౌందర్య చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సౌందర్య సోదరుడు అమర్నాథ్ సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా ఖమ్మం జిల్లా ఏదులాపురానికి చెందిన ఎదురుగట్ల చిట్టిమల్లు అనే వ్యక్తి ఖమ్మం కలెక్టర్, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హైదరాబాద్ జల్‌పల్లిలో సౌందర్యకు ఆరు ఎకరాల్లో ఎస్టేట్ ఉందని, దాన్ని అమ్మాలని మోహన్ బాబు ఆమెపై ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనికి సౌందర్య ఒప్పుకోకపోవడంతో సాక్ష్యాలు దొరక్కుండా హత్య చేయించారని ఆరోపించాడు. వెంటనే మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేశాడు.

# వెయిట్ లాస్.. పాయె... ప్రాణం పోయె

**తిరువనంతపురం, మార్చి 12, ( వెలుతురు)**



బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేరళకు చెందిన 18 ఏళ్ల యువతి వాటర్ డైట్ ఫాలో అయిందట. అయితే సరైన అవగాహన లేకుండా చేసిన ఈ డైట్ ఆమె ప్రాణాలనే హరించింది. ఆమె చేసిన అతిపెద్ద బ్లండర్ మిస్టేక్స్ వల్లనే ఆమె చనిపోయిందని డాక్టర్లు చెప్తున్నారు. ఆ యువతి చేసిన తప్పులు ఏంటి? డైట్ చేస్తూ బరువు తగ్గాలనుకున్న వారు చేయకూడని తప్పులు ఏంటో? బరువు తగ్గడానికి డైట్ని ఫాలో అయ్యేవారు చేయాల్సిన పనులు ఏంటో ఇప్పుడు చూసేద్దాం. సోషల్ మీడియాలో ఓ డైట్ని చూసి ఓ యువతి దానిని ఫాలో అవ్వాలనుకుంది. ఆ డైట్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోకుండా.. వాటర్ డైట్ని ప్రారంభించింది. ఆరు నెలల నుంచి కేవలం నీటిని తీసుకుని.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో చనిపోయింది. షాకింగ్ విషయం ఏంటంటే ఆమె భారీ బరువు ఉంది.. అందుకే ఇలా చేసిందనుకోవడానికి కూడా లేదు. ఆమె కేవలం 24 కేజీలు మాత్రమే ఉందట. అయినా సరే బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఆమె చేసిన ఈ పని అందరినీ షాక్కి గురి చేసింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేవలం నీటిని తీసుకోవడం ప్రారంభించి.. పూర్తిగా శరీరానికి కావాల్సిన పోషకాలు ఇవ్వడం మానేసిందట. అలాగే ఎక్కువసేపు వ్యాయామం చేయాలనే చూసేదట. దీనివల్ల ఆమె వీక్ అవుతున్నా సరే.. వైద్యుల దగ్గరకు వెళ్లకపోగా.. ఆ డైట్ ఫాలో అవ్వడం మాత్రం ఆపలేదట. దీంతో చనిపోవడానికి 12 రోజుల ముందు ఐసీయూలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. వెంటిలేటర్పై ఉంచినా ట్రీట్మెంట్కి ఆమె శరీరం సహకరించక కన్నుమూసింది. బరువు తగ్గడానికి డైట్ ఫాలో అవ్వాలనుకోవడం మంచి విషయమే. కానీ ఇక్కడ తెలియకుండా చాలామంది చేసే అతి పెద్ద మిస్టేక్ ఏంటి అంటే.. శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తూ.. ఫుడ్ని కంట్రోల్ చేయడమే డైట్. కానీ దీనిని పక్కన పెట్టి.. శరీరానికి ఏమి కావాలో వాటిని అందించకుండా.. తీసుకునే ఆహారాన్ని కూడా పూర్తిగా కట్ చేస్తారు కొందరు. ఇదే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు నిపుణులు. వీటిని ఫాలో అవ్వడం వల్ల బరువు తగ్గుతున్నాము అనుకుంటారు కానీ.. దానికన్నా ఎక్కువగా వీక్గా మారిపోతారని హెచ్చరిస్తున్నారు.సోషల్ మీడియాలో మీరు ఏ డైట్ గురించి తెలుసుకున్నా.. దానిని ఫాలో అవ్వాలనుకున్నా.. దాని గురించిన పూర్తి విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. అలాగే మీ శరీరానికి ఆ డైట్ వర్క్ అవుట్ అవుతుందో లేదో నిపుణుల సలహాలు తీసుకోవాలి. లేదంటే మీరే వైద్యుల సహాయం తీసుకుని.. వారు ఇచ్చే డైట్ ప్లానింగ్ని ఫాలో అయితే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకానీ.. సోషల్ మీడియాలో ఎవరో చెప్పారు కదా అని వాటిని గుడ్డిగా ఫాలో అయితే మాత్రం ప్రాణాల మీదకి తెచ్చుకుంటారు. శరీరానికి కావాల్సిన పోషకాలను డైట్లో అందించాలి. మీరు చేసే డైట్లో అది కుదరక పోతే.. నిపుణుల సలహాలతో ఆ పోషకాలను సప్లిమెంట్స్ రూపంలో అయినా తీసుకోవాలి. డైట్లో ఏ ఫుడ్ని ఎక్కువగా తీసుకోవాలో.. ఏ ఫుడ్కి దూరంగా ఉండాలో తెలుసుకోవాలి. వాటి ప్రకారం సమతుల్యమైన డైట్ని తీసుకోవాలి. ఫుడ్ తీసుకోవడం మానేయడం డైట్ కాదు. శరీరానికి అవసరమైన ఫుడ్ని తగినంత మోతాదులో అందిచడమే నిజమైన డైట్.బరువు తగ్గడానికి డైట్ మేజర్ పాత్ర పోషించినా.. మీ లైఫ్ స్టైల్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మీ నిద్ర, మీరు చేసే పనులు, మీ జాబ్, స్ట్రెస్.. ఇలా ఎన్నో కారణాలు బరువు పెరిగేలా చేస్తాయి. కాబట్టి.. వాటన్నింటిపై కూడా ఫోకస్ చేయాలి. వ్యాయామం, మెడిటేషన్ కూడా మీ డైలీ రొటీన్లో భాగంగా ఉండాలి. శరీరానికి తగినంత నిద్ర కూడా అందించాల్సి ఉంటుందని మరిచిపోకూడదు. అప్పుడే మీరు హెల్తీగా బరువు తగ్గగలుగుతారు. ఏ డైట్ ఫాలో అవ్వాలనుకున్నా.. డైటీషియన్ల, నిపుణులు, వైద్యుల సహాయం కచ్చితంగా తీసుకోవాలని మరచిపోకండి. గుర్తించుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. అందరీ శరీరతత్వం ఒకేలా ఉండదు. కాబట్టి ఎవరికైనా ఓ డైట్ వర్క్ అయితే దానిని మీరు గుడ్డిగా ఫాలో అవ్వకండి. అలాగే వైద్యులు సూచించినా లేదా మీరు ఫాలో అయ్యే డైట్ కూడా మీకు రిజల్ట్స్ లేట్గా ఇవ్వొచ్చు. కాబట్టి కంగారు పడొద్దు. ఆలస్యంగా ఫలితాలు వచ్చినా.. మంచి ఫలితాలు వస్తాయి. ఎక్కడ మిస్టేక్స్ చేస్తున్నారో తెలుసుకుని.. వాటిని కరెక్ట్ చేసుకుని.. హెల్తీగా బరువు తగ్గేలా చూసుకుంటే మంచిది.

## నష్టాల్లో ఐటీ స్టాక్స్...

**ముంబై మార్చి 12, ( వెలుతురు)**

భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి.

**3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ**

అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com